RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY　　తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 133 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం,నవంబర్,15,2025 | పేజీలు : 8　వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 133 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday,November,15,2025 | PAGES : 8　RS : 4 /- |

## ‘ఇకనైనా అహంకారం తగ్గించుకుంటే బెటర్’

### జూబ్లీహిల్స్ ఫలితంపై బీఆర్ఎస్‌కు సీయం రేవంత్ హితవు



**హైదరాబాద్,నవంబర్,14,తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు కోసం కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు, ఓటర్లకు ధన్యవాదాలు చెప్పారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదు.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత హైదరాబాద్ ప్రజలకు కాంగ్రెస్‌పై క్రమంగా నమ్మకం పెరుగుతోందని అన్నారు. గెలుపోటములకు కాంగ్రెస్ ఎప్పుడూ కుంగిపోదు.. పొంగిపోదు అని చెప్పారు. ప్రజల తరపున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి.. జూబ్లీహిల్స్‌లో తీర్పు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్, బీజేపీ నేతలు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రాష్ట్ర ఆదాయంలో 65 శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోందని.. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వాళ్లం పోషిద్దామని పిలుపునిచ్చారు. హైడ్రా, ఈగల్ వంటి సంస్థలు హైదరాబాద్ అభివృద్ధి కోసమే తెచ్చినట్లు తెలిపారు. కానీ వాటిపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టి మరీ తప్పుడు ప్రచారం చేసింది.. ప్రజలు వాస్తవాన్ని గుర్తించి ఓటు వేశారని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్

# ఘన విజయం..

### 24,729 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్..



**హైదరాబాద్,నవంబర్,14,తెలంగాణ దిశ :** ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని అందుకుంది.. సమీప ప్రత్యర్థి.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాగంటి సునీతా గోపినాథ్‌పై భారీ మెజార్టీతో గెలుపొందారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యదవ్.. దాదాపు 25 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించరు నవీన్ యాదవ్.. అయితే, ఉప ఎన్నికకు సంబంధించిన కౌంటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఆధిక్యంలోనూ కొనసాగారు నవీన్ యాదవ్.. పోస్ట్ బ్యాలెట్లు మొదలు కొని.. ప్రతీ రౌండ్‌లోనూ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ.. తన మెజార్టీని పెంచుకుంటూ ముందుకు సాగారు.. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి డిపాజిట్ కూడా దక్కలేదు.. కౌంటింగ్ మధ్యలోనూ కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయారు దీపక్ రెడ్డి.. తొలి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 8,911 ఓట్లు రాగా.. బీఆర్ఎస్‌కు 8,864 ఓట్లు వచ్చాయి.. దీంతో, తొలి రౌండ్‌లో 47 ఓట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ ఖాతా ఓపెన్ చేసినట్టు అయ్యింది.. ఇక, రెండో రౌండ్‌లో కాంగ్రెస్ లీడ్ 2,948 ఓట్లకు చేరింది.. మూడో రౌండ్‌లోనే కాంగ్రెస్‌కు 2,999 ఓట్ల ఆధిక్యం లభించడంతో.. మడో రౌండ్ పూర్తి అయ్యే సరికి హస్తం పార్టీ 6,012 ఆధిక్యంలోకి వెళ్లింది.. నాల్గో రౌండ్‌లో 3,547 ఓట్ల ఆధిక్యం లభించడంతో.. ఆ రౌండ్ కంప్లీట్ అయ్యే సరికి మొత్తం లీడ్ 9,559కి పెరిగింది.. ఇక, ఐదో రౌండ్‌లో 3,300 ఓట్ల ఆధిక్యం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. ఈ రౌండ్ పూర్తి అయ్యే సరికి మొత్తం 12,857 ఓట్ల లీడ్‌లోకి దూసుకెళ్లారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్.. మరోవైపు, ఆరో రౌండ్‌లో 2,938 ఓట్ల ఆధిక్యం, ఏడో రౌండ్‌లో 4,000 ఓట్ల ఆధిక్యంతో.. ఏడు రౌండ్లు పూర్తి అయ్యే సరికి కాంగ్రెస్ ఆధిక్యం 19,797 వేలకు చేరింది.. ఎనిమిదో రౌండ్‌లో కూడా ఆధిక్యం దక్కడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం 20 వేల మార్క్‌ను దాటేసి.. 21,672కి చేరుకుంది.. తొమ్మిదో రౌండ్‌లో కూడా ఆధిక్యం పెరిగిన నేపథ్యంలో.. కాంగ్రెస్ అభ్యర్థికి 23,921 ఆధిక్యం లభించింది.. ఇక, చివరిదైన పదో రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని కనబరిచింది.. దీంతో, 24,729 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ ఘన విజయం సాధించారు.. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్‌పై నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ కొట్టగా.. బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి డిపాజిట్ గల్లంతు అయ్యింది..

## జూబ్లీహిల్స్ ఫలితంపై కాంగ్రెస్‌లో సంబరాలు

### బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారు: సీతక్క

**హైదరాబాద్,నవంబర్,14,తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుతో ఆ పార్టీ నాయకు లు సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఫలితాలపై మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక రాజకీయాలన్నీ ప్రజలకు స్పష్టంగా తెలుసు అని అన్నారు. దశా బ్దకాలం పాటు ఏ పని చేయని బీఆర్ఎస్ ఎంత తప్పుడు ప్రచారం చేసినా, జూబ్లీహిల్స్ ఓటర్లు విశ్వసించలేదని ఆమె వ్యాఖ్యా నించా రు. ప్రజలతో పాటు మంత్రివర్గం, కార్యకర్తలు పటిష్ఠంగా నిలిచిన ందునే ఈ విజయఫలితం సాధ్యమైందని సీతక్క తెలిపింది. కాం గ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పూర్తిగా లోకల్, బీసీ సమాజానికి చెందిన, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కావడం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌పై ఆడినా, మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని ముందుకు తీసుకొచ్చినా, ఓటర్లు ప్రభావితం కాలేదని ఆమె చెప్పుకొచ్చారు. గతంలో పీజేఆర్ చేసి న అభివృద్ధిని ప్రజలు గుర్తు పెట్టుకున్నారని, కేటీఆర్ చేసిన బుల్డోజర్ ఆరోపణలను కూడా ప్రజలు నమ్మలేదని సీతక్క స్పష్టం చేశారు. నగరం ముని గిపోకుండా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రజల ప్రయో జనాల



కోసమేనని తెలిపారు. హైదరాబా ద్‌లో బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించిన సీతక్క.. డ్రగ్స్, క్లబ్‌లు, పబ్‌ల సంస్కృతిని కేటీఆర్ ప్రోత్సహించాడని ఆరోపించారు.

## పని చేయని రాహుల్‌గాంధీ

# ‘ఓట్ చోర్’ పాచిక..!


**పాట్నా,,నవంబర్,14:** బీహార్ ఎన్నికలకు ముందు అంతన్నారు.. ఇంత న్నారు. తీరా ఫలితాలు వచ్చేటప్పటికీ బొక్కబోర్లా పడ్డారు. ఇదంతా ఎవరి గురించి అంటారా? అదేనండీ.. ఇండియా కూటమి గురించి. ఎన్నికల షెడ్యూల్ రాక ముందు నుంచి తమదే అధికారం అంటూ ప్రచారం చేసుకుంది. తీరా ఫలితాలు వచ్చాక సీన్ రివర్స్ అయింది. బీహారీయులు కోలుకోలేని దెబ్బ కొట్టారు. ఎన్నికలకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టింది. ప్రత్యేక ఓటర్ సర్వే చేపట్టింది. దీనిపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నానా రాద్ధాంతం చేశారు. బీజేపీతో ఈసీ కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతున్నారంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గత వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు.. ఈ ఇష్యూపైనే నడిచింది. విపక్ష పార్టీలన్నీ పార్లమెంట్ లోపల.. బయట నిరసనలు.. ఆందోళనలు నిర్వహించారు. అంతేకా కుండా బీహార్‌లో తేజస్వి యాదవ్‌తో కలిసి రాహుల్ గాంధీ ‘ఓట్ చోర్’ యాత్ర కూడా చేపట్టారు. అధికార పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతుం దంటూ ప్రచారం చేశారు. చివరికి ఈ ప్రచారాన్ని ఎవరూ నమ్మలేదని



తేలిపోయింది. బీహారీయులంతా ఏకపక్షంగా.. ఎన్డీఏ కూటమికే మద్దతు తెల్పారు. ఎక్కడా కూడా కాంగ్రెస్ ప్రభావం చూపించలేదు. తొలుత కొన్ని చోట్ల ముందంజలో కొనసాగినా.. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా డౌన్ అయిపోయింది. చివరి హస్తం పార్టీకి రిక్తహస్తమే మిగిలింది. ఎక్కడా చూపించలేదు. బీహార్ ఫలితాలను బట్టి ఓట్ల చోరీ ప్రచారాన్ని ఎవరూ నమ్మడం లేదని తేలిపోయింది.

## బిహార్ ఎన్నికల్లో చిరాగ్ సత్తా..

### జనసేనతో పోల్చుతున్న నెటిజన్లు



**పాట్నా,నవంబర్,14:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకూటమి డబుల్ సెంచరీ చేసింది. 205 స్థానాల్లో లీడింగ్ దిశగా దూసుకెళ్తున్న కూటమిలో అభ్యర్థుల్లో ఇప్పటికే పలువురి విజయం ఖాయమైంది. ఈ ఎన్నికలు ఎన్డీయే కూటమి పట్టం కట్టడమే కాకుండా.. యువనేత రాజకీయ ఆవిర్భావానికి వేదికయ్యాయి. లోక్ జనశక్తిపార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ బిహార్ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారు. తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ కు తగ్గ తనయుడని నిరూపించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమితో జతకట్టిన లోక్ జనశక్తి పార్టీ.. 29 స్థానాల్లో పోటీకి దిగగా.. 21స్థానాల్లో ఆధిక్యంలోకి వచ్చారు. 72 శాతం స్ట్రైక్ రేటుతో విజయాన్ని నమోదు చేయనున్నారు. గతేడాది లోక్ సభ ఎన్నికల్లోనూ ఐదు స్థానాల్లో పోటీ చేయగా.. 5 స్థానాల్లోనూ విజయం సాధించారు. ఈఏడాది కూడా ఆయన విజయం పార్టీ అభ్యర్థులు విజయం దిశగా దూసుకెళ్తుండటంతో.. పార్టీ పలుకుబడి పెరిగింది. 2020అసెంబ్లీ ఎన్నికల సమయంలో .. జేడీయూ తో విభేధాల కారణంగా ఒంటరిగా పోటీకి దిగారు చిరాగ్. 137 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేసి..ఒకే ఒక్క స్థానంలో గెలిచి ఘోర అవమానాల పాలయ్యారు. రామ్ విలాస్ పాశ్వాన్ వారసత్వాన్ని ముందుకు నడిపించే సత్తా ఆయనకు లేదని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయాన్ని వెల్లడించారు. ఆతర్వాత 2021 లో సొంత బాబాయ్ పశుపతి కుమార్ పారస్ పార్టీనిచీల్చి.. రామ్‌విలాస్ పాశ్వాన్ వారసత్వం కోసం పోటీ పడటంతో పరిస్థితి మరింత దిగజారింది. 21స్థానాల్లో ఆధిక్యంలో కి వచ్చారు. 72 శాతం స్ట్రైక్ రేటుతో విజ యాన్ని నమోదు చేయనున్నారు. గతేడాది లోక్ సభ ఎన్నికల్లోనూ ఐదు స్థానాల్లో పోటీ చేయగా.. 5 స్థానాల్లోనూ విజయం సాధించారు.

## కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం

# బీఆర్ఎస్సే..: కేటీఆర్




**హైదరాబాద్,నవంబర్,14,తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఓటరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ నందినగర్‌లోని ఆయన నివాసంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాగంటి సునీత చివరి వరకు పోరాటం చేశారని కొనియాడారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి స్పెషల్ థాంక్స్ చెప్పారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని.. చివరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు. ఈ ఎన్నికతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనే అనే విషయం స్పష్టమైందన్నారు. రాజకీయాలకు మాగంటి సునీత కొత్త అయినప్పటికీ అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చారని కామెంట్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ సర్కార్ చేసిన మోసాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని అన్నారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిం దేనని అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయని అన్నారు. ఏదే ఏమైనా ప్రజా తీర్పును శిరసా వహించాలని.. ఈ ఫలితంతో నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని.. ఆ విషయంలో నేడు బిహార్ ఎన్నికల్లో సుస్ప ష్టం అవుతోందని కేటీఆర్ అన్నారు.

# గాంధీభవన్ లో అంబరాన్నంటిన "జూబ్లీహిల్స్" సంబరాలు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయ సోపానాలు

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు



**హైదరాబాద్, నవంబర్ 14, (తెలంగాణ దిశ)** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల గాంధీభవన్ లో శుక్రవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయ లు కాల్చారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలను అభినందించారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సోపానాలని ఆమె అన్నారు. నవీన్ యాదవ్ నాయకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతాడని అన్నారు. పార్టీ తరఫున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో స్టార్ క్యాంపెనర్ గా నియమించి ప్రచారం చేసేందుకు అవకాశం కల్పించినందుకు పార్టీ పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకలు





**మల్లాపూర్, నవంబర్ 14, (తెలంగాణ దిశ) :**భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ చాచా నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు విక్టరీ జోష్ ఆధ్వర్యంలో చాచా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకి ఇష్టమైన పిల్లల హక్కులు, సంరక్షణ, విద్యపై అవగాహనను పెంచేందుకు నవంబర్ 14 బాలల దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, బి. రాఘవ రెడ్డి, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, కె. సీతారాం రెడ్డి, నాగిళ్ళ బాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు పూలేపాక అంజయ్య, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు సాయి గౌడ్, నాయకులు రాజు గౌడ్, సుజిత్ రెడ్డి, శ్రీనివాస్, ప్రకాష్ రెడ్డి, భాను, బాల్ నర్సయ్య, నాచారం డివిజన్ నాయకులు గద్ద క్రాంతి కుమార్, హీరాలాల్, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయి గౌడ్, ఉపాధ్యక్షులు విక్టరీ జోస్, ఎస్వీ కిట్టు, వర్మ, జమీలా బేగం, జానీ, వర్మ పాల్గొన్నారు.

# రాజకీయాలలో

# గెలుపు ఓటములు సహజం... కేటీఆర్





**హైదరాబాద్, నవంబర్ 14, (తెలంగాణ దిశ) :**రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ భవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి పని చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వారికి తోడుగా ప్రతి బూత్‌లో స్థానిక జూబ్లీహిల్స్ పార్టీ శ్రేణులు, నాయకులు కూడా కష్టపడ్డారని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యర్థికి రాజకీయ అనుభవం లేకపోయినా, చాలా కష్టపడి ఎన్నికల్లో గెలుపు కోసం పోరాటం చేశారని అన్నారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు కూడా అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు, ప్రజలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఓటమితో ఎవరు కుంగిపోవద్దని మరింత సమరోత్సవాహంతో పోరాడాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని

# నిధుల పరిష్కారానికి చర్యలు





**మేడ్చలజిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (తెలంగాణ దిశ) :** భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం మార్గదర్శకాల ప్రకారం ఫేజ్ 4వ విడత అన్ క్లెయిమ్డ్ ఫండ్స్ (డిఈఏఎఫ్) క్యాంప్‌ను లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రాధిక గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 13వ తేదీలోపు అంతకు ముందు ఉన్న అన్ని క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలని అన్ని బ్యాంకులు, బీమా సంస్థలు, అన్ని ఇతర ఆర్థిక సంస్థలను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన క్లెయిమ్ చేయబడని నిధుల వివరాలను అందించాలని ఆమె ఆదేశించారు. అలాగే, క్లెయిమ్ చేసుకోవడానికి కావాల్సిన రుజువులు సమర్పించడానికి సంబంధించిన సమాచారాన్ని అందించాలని సంబంధిత అధికారులను కోరారు. క్లెయిమ్ సెటిల్ మెంట్ అయిన కొంత మంది చట్టబద్ధమైన హక్కుదారులకు ఆయా బ్యాంకుల అధికారుల సమక్షంలో ఆర్ బీఐ జీఎం ద్వారా శాంక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పది సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయకుండా ఉన్న సొమ్ము ఆర్ బిఐకి బదిలీ అయ్యేలోపు తిరిగి పొందాలని దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. అలాగే మరచిపోయిన చట్టబద్ధమైన హక్కుదారులకు సహాయం చేయాలని మార్గనిర్దేశం చేయాలని అన్ని సంబంధిత ఆర్థిక విభాగాలకు సూచించారు. అన్ని బ్యాంక్ నోడల్ అధికారులు, బీమా సంస్థల నోడల్ అధికారులు, పబ్లిక్ క్లెయిమ్ సెటిల్ చేసిన వ్యక్తులు ఈ సమావేశంలో ప్రసంగించారు. ఇందులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం, హైదరాబాద్ సుబ్రభత్, కెనరా బ్యాంక్ మేడ్చల్ జిల్లా కో ఆర్డినేటర్ డీజీఎం కృష్ణ కాంత్ రాయ్, నాబార్డ్ డిడిఎం అఖిల్ పున్న, సి. శివ ప్రసాద్, ఎల్ డిఎంలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా పనగట్ల చక్రపాణి గౌడ్

**కుషాయిగూడ, నవంబర్ 14, (తెలంగాణ దిశ) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఉప్పల్ నియోజకవర్గం కుషాయిగూడ గ్రామానికి చెందిన పనగట్ల చక్రపాణి గౌడ్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ తీన్మార్ మల్లన్న నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికి చక్రపాణి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతానికి కృషి కృషి చేస్తానని అన్నారు. పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో 2028 లక్ష్యంగా తెలంగాణా రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని అధికారంలోకి తీసుక రావడమే ధ్యేయంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు.



# తెలంగాణ దిశ కథనానికి స్పందన

# కమలానగర్ లో చెత్త కుప్పలు తొలగింపు





**ఏఎస్ రావునగర్, నవంబర్ 14, (తెలంగాణ దిశ):** "కమలానగర్ అయ్యప్ప ఆలయం వద్ద డేబ్రీస్ సమస్య జిహెచ్ఎంసి నిర్లక్ష్యం... భక్తులకు ఇబ్బంది" అన్న శీర్షికతో తెలంగాణ దిశలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గత కొన్ని రోజులుగా రోడ్ల పక్కన ఉన్న డేబ్రీస్ ను తొలగించారు. కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన డేబ్రీస్ కుప్పలు పేరుకుపోవడంతో పాదచారులు, వాహన చోదకులతో పాటు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నెలల తరబడి డేబ్రీస్ కుప్పలను తొలగించకపోవడంతో కాలనీవాసులు తెలంగాణ దిశ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో అధికారులు స్పందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



కమలానగర్ అయ్యప్ప ఆలయం వద్ద డేబ్రీస్ సమస్య జిహెచ్ఎంసి నిర్లక్ష్యం... భక్తులకు ఇబ్బంది

తెలంగాణ దిశ www.telanganadishaepaper.com 13 Nov 2025 - Page 2, Cell No: 99511 36595

# తురకపాలెం మరణాలపై కొనసాగుతున్న మిస్టరీ!

**గుంటూరు,తెలంగాణ దిశ :**గుంటూరు జిల్లా తురకపాలెంలో వరుస మరణాలు సంచలనంగా మారాయి. అధికారులను పరుగులు పెట్టించిన ఘటను అసలు కారణం ఏంటనేది ఇంత వరకు వెలుగులోకి రాలేదు. ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నా ప్రయోజనం లేదు.దీంతో స్థానికంగా ఉన్న ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ వ్యాధి నియంత్రణ బృందం అక్కడమరికొన్ని పరీక్షలు చేస్తోం ది. అసలు విషయం గుర్తించే పనిలో ఉంది. ఓవైపు వైద్య పరీక్షలు కొసాగిస్తూనే మరోవైపు ఇతర కారణాలపై అధికారులు ఆరా తీశారు. ఈ క్రమంలోనే కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఈ మిసరీ మరణాల కేసు మరో మలుపు తిరిగేటట్టు కనిపిస్తోంది. ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష వైద్యం కారణంగానే ఇదంతా జరిగిందనే అనుమానాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన సెలైన్ వాడకం, మితి మీరిన డోస్‌లో మందులు ఇవ్వడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందా అన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.తురకపాలెంలో జ్వరం వచ్చిన తర్వాత చాలా మంది బాధితులు అనుమానిత ఆర్ఎంపీ వద్దే చికిత్స చేయించుకున్నారని తెలుస్తోంది. వారికి చికిత్స చేసే క్రమంలో కాలం చెల్లిన సెలైన్‌తోపాటు, మోతాదుకు మించిన యాంటీబయాటిక్స్ వాడినట్టు అధికారులు గుర్తించారు. ఈ చర్యల వల్ల బాధితులకు జ్వరాలు తగ్గకపోవడంతోపాటు ప్రాణాంతకంగా మారినట్టు భావిస్తున్నారు. పరిస్థితి చేయి దాటిపోయిన తర్వాత వాళ్లంతా వేర్వేరు ఆసుపత్రులను ఆశ్రయించారని తెలుస్తోంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో మాట్లాడిన తర్వాత అధికారులు ఆర్ఎంపీ వైద్యంపై క్లారిటీకి వచ్చారు. దీంతో ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్‌లో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో యాంటీబయోటిక్ మందులు గుర్తించారు. అనంతరం క్లినిక్‌ను సీజ్ చేశారు. ప్రస్తుతం అధికారుల అదుపులోనే ఆర్ఎంపీ ఉన్నారు. చేసిన వైద్యంపై ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వైద్యం ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆర్ ఎంపీ క్లినిక్ సీజ్: భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిన తురకపాలెంలో గ్రామంలోని ఓ ఆర్ఎంపీ నడుపుతోన్న క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి సీజ్ చేశారు. మృతుల్లో కొందరు ఆర్ఎంపీ వద్దే తొలుత చికిత్స పొందినట్లు గుర్తించారు.

# విజయ హైస్కూల్ లో

# ఉపాధ్యాయులే విద్యార్థులైన వేళ





**కాప్రా, నవంబర్ 14, (తెలంగాణ దిశ) :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కాప్రా విజయ హైస్కూల్ పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు బాల్య దశలో ఉన్న విద్యార్థులు తరగతి గదిలో చేసే అల్లర్లు, చదివే విధానం మొదలైనవి నాటనాభినయంతో తమ బాల్యాన్ని గుర్తు చేసుకుని చక్కని అభినయంతో విద్యార్థులను అలరించారు. పాఠశాల వాతావరణం విద్యార్థులతో ఆహ్లాదభరితంగా మారింది. 3వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు వ్యాస రచన, ఉప న్యాస, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థులు బాల్యంలోనే బహుముఖ ప్రజ్ఞా పాటవాలతో బాగా రాణించి ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం




విద్యార్థులందరికీ ప్రోత్సాహక కానుకలను, మిఠాయిలను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఒత్తిడి లేని భవిష్యత్తు

# నిర్మాణం కోసమే ఎగ్జామ్‌థాన్

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, నవంబర్ 14, (తెలంగాణ దిశ) :** బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అండగా నిలుస్తూ ఒత్తిడి లేని తరం నిర్మాణ లక్ష్యాన్ని మరింత బలపరుస్తూ ఎగ్జామ్‌థాన్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మద్దతు ప్రకటించారు. సమాజంలో పిల్లలతో పాటు ప్రముఖుల మద్దతు ఇందుకు ఎంతో బలాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ఎగ్జామ్‌థాన్ అనేది విద్యార్థుల్లోని పరీక్ష భయం, ఆందోళనను తొలగించడానికి కోలేజ్ మెంటర్ స్థాపకులు రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన సామాజిక ఉద్యమం అని అన్నారు. దీనిని కావేరి యూనివర్సిటీ సమర్పిస్తుందన్నారు. సమయానుకూలమైన అవసరాన్ని గుర్తించి చిన్న ప్రయత్నంగా మొదలైన ప్రయత్నం ప్రస్తుతం తల్లిదండ్రులు, గురువులు, అధికారులు, డాక్టర్లు, ఇంజనీర్లు, నాయకులు కలసి ముందుకు వస్తున్న సామూహిక మిషన్‌గా విస్తరించిందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎగ్జామ్‌థాన్ ద్వారా మొత్తం సమాజం ఒక్కటై, ఒకే లక్ష్యంతో నడవడం, పరుగెత్తడం, ప్రతి




విద్యార్థి ఒత్తిడి లేని నేర్చుకునే వారిగా మారేందుకు, మేము మీతో ఉన్నామని అన్నారు. ప్రోత్సాహం, ధైర్యవంతుడైన పిల్లలు రేపటి బలమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. పరీక్ష ఒత్తిడిని తగ్గించడం ద్వారా మనం సంతోషకరమైన భవిష్యత్తు తరాన్ని నిర్మిస్తున్నామన్నారు. అలాగే బలమైన, అభివృద్ధి చెందిన దేశాన్ని సృష్టిస్తున్నామని ఆయన అన్నారు.


# సంపాదకీయం

## రొమాన్స్ కల్చర్...!

ప్రేమ ఎప్పుడు, ఎక్కడ మొదలవుతుందో ఎవరు చెప్పలేరు కరెక్టే. కానీ పెళ్లి తర్వాత కూడా ప్రేమలు పుడుతున్నాయంటూ రీసెంట్ స్టడీ తెలిపింది. అదీ కూడా ఎక్కడో కాదు.. ఆఫీస్‌లే అడ్డాగా మారుతున్నాయంటూ షాకింగ్ విషయాలు వెల్లడించింది.ప్రస్తుతం మార్కెట్‌లో రొమాంటిక్ రిలేషన్‌షిప్స్ అందుబాటులో ఉంటున్నాయి. మార్కెట్?లో ఉన్నాయంటే ఇవేమి కొనుక్కునేవి కాదు. కానీ మార్కెట్‌లో దొరికే వస్తువుల్లా మారిపోయాయి రిలేషన్?షిప్స్. ముఖ్యంగా జెన్ జి కిడ్స్ ఈ రిలేషన్ షిప్స్ ట్రెండ్స్‌ని బాగా ఫాలో అవుతున్నారు. ప్రతి వ్యక్తితోనూ వారికున్న రిలేషన్‌కి విచిత్రమైన పేర్లు పెట్టేసి ట్రెండ్ చేస్తున్నారు. తాజాగా జరిగిన సర్వే ప్రకారం.. ఆఫీసులో పనితో పాటు.. ఉద్యోగులు ప్రేమలో కూడా పడుతున్నారని.. దానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయని తెలిపింది. ఇంతకీ ఆ సర్వే ఏంటి? దానిలోని షాకింగ్ విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రిలేషన్? షిప్స్? అనేవి రోజు రోజుకి కొత్త రంగు పులుముకుంటున్నాయి. ఈ రంగుల ప్రపంచం కోసం స్కూల్, కాలేజీ రోజులకే వెళ్లక్కర్లేదు. ఆఫీసులకు కూడా వెళ్లొచ్చు. ఇది మేము చెప్పేది కాదు.. ఈ అంశంపై నిర్వహించిన అనేక పరిశోధనలు చెప్తున్నాయి. పెళ్లికానీ వారితో పాటు.. వివాహితులు కూడా ఆఫీసుల్లోని తమ సహోద్యోగులతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్నారని తేలింది. ఇక్కడ గుర్తించాల్సిన మరో విషయం ఏమిటంటే.. గతంలో ఇతర దేశాల్లో ఈ కల్చర్ ఉండేదని.. ఇప్పుడు ఇండియాలో కూడా ఇది సాధారణంగా మారిపోయిందని తేల్చింది. ఈ సెన్సిటివ్ అంశంపై ఫోర్బ్స్ అడ్వైజర్ 2023-24కు గానూ ఓ సర్వే నిర్వహించింది. దీనిలో భాగంగా వారు 100 మంది ఉద్యోగులలో 60 మంది ఉద్యోగులు ఆఫీసు ప్రేమలో భాగమవుతున్నారంటూ షాకింగ్ విషయాలు తెలిపింది. హైలెట్ ఏంటి అంటే వీరిలో 40 శాతం మంది తమ పార్టనర్?తో కలిసి జీవించలేకపోతున్నామనే రీజన్ చూపించి.. ఆఫీస్ రిలేషన్?లోకి వెళ్తున్నారట. అటు తమ పార్టనర్?తో పాటు.. ఇటు లవ్?లో ఉన్నవారిని మోసం చేస్తూ ప్రేమ బంధాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. ఫోర్బ్స్ అడ్వైజర్స్ చేసిన ఈ సర్వేలో 2000 మంది ఉద్యోగులు పాల్గొనగా.. వారిలో 61 శాతం మంది ఈ తరహా రిలేషన్?లోకి వెళ్లినట్లు తెలిపారు. 50 శాతం మంది ఉద్యోగులు తమ సహోద్యోగులను ఫ్లర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇండియాలోని పలు నగరాల్లో ఈ ఆఫీస్ ప్రేమలు పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇండియాలో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నగరాల్లో పని చేసే ఉద్యోగుల్లో 20 నుంచి 25 శాతం మంది తమ సహోద్యోగితో రిలేషన్ పెంచుకున్నట్లు తెలిపారు. ఆఫీస్?లో ఈ తరహా రిలేషన్స్ పెరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయట. దానిలో మొదటిది ఏంటి అంటే.. ఆఫీస్ తర్వాత బయటకు వెళ్లి లవ్? లైఫ్?ని వెతుక్కోవడం కష్టమవుతుందట. అంత సమయం ఉండట్లేదు కాబట్టి.. పైగా ఆఫీస్?లోనే ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి.. బయటకు వెళ్లే అవసరం లేకుండా అదే ప్రదేశంలో లవ్ లైఫ్?ని ఎంచుకుంటున్నారట. ఈ తరహా ప్రేమను కొనసాగించడం చాలా ఈజీ అని 65 శాతంమంది ఒప్పుకున్నారు.సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ప్రారంభించినప్పుడు ఈ స్నేహం మొదలవుతుందన్నారు. ఈ తరహా రిలేషన్ కొనసాగించేవారు వర్క్?ని పక్కన పెడుతున్నారా అంటే లేదట. ఇంకా త్వరగా తమ టార్గెట్స్?ని కంప్లీట్ చేస్తున్నారట. అప్పుడు తాము ప్రేమించిన వారితో ఎక్కువ సమయం గడపవచ్చని భావిస్తున్నారట. ఈ ఆఫీస్ రిలేషన్ వల్ల కుటుంబంపై కచ్చితంగా ప్రభావం ఉంటుందట. ఎందుకంటే బయట కావాల్సిన రిలీఫ్ దొరికేస్తుంటే ఇంక ఇంట్లో దాని గురించి ఆలోచించట్లేదట. పైగా ఇంటికెళ్తే ఖర్చులు, బాధలు, వంటివే ఎక్కువగా కనిపిస్తాయట. కేవలం తిని, పడుకోవడానికి ఇంటికి వెళ్లేవారు కూడా ఉన్నారు. మరి ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేసే వీలు ఎక్కడ ఉంటుంది. ఈ ఆఫీస్ రిలేషన్స్ వల్ల సొంత ఫ్యామిలీకి దూరమవుతున్నారని గుర్తిస్తే ఈ ట్రెండ్ కాస్త కనుమరుగయ్యే అవకాశముంది. ఇది క్లాసిక్ రిలేషన్?గా చెప్పొచ్చు. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటూ లేదా డేటింగ్ చేస్తూ పెళ్లి చేసుకోవాలనుకుంటే దానిని రిలేషన్?షిప్ అంటారు. దీనిలో కమిట్?మెంట్ మేజర్ రోల్ ప్లే చేస్తుంది. అలాగే ఒకరికొకరు ఇచ్చుకున్న ప్రామిస్?లను వర్క్? అవుట్ చేసేందుకు ఇద్దరు ప్రయత్నిస్తూ ఉంటారుఈ రిలేషన్?లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ దానికంటూ ఏమి పేరు పెట్టరు. వీరు డేట్స్?కి వెళ్తారు. రోజంతా చాటింగ్ చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రొమాన్స్ కూడా చేసుకుంటారు. కానీ ఈ రిలేషన్?ని సీరియస్?గా తీసుకెళ్లరు. పరిస్థితులకు అనుగుణంగా తమ రిలేషన్ కొనసాగిస్తారు. ఈ రిలేషన్?లో ఇద్దరూ ప్రేమించుకుంటారు. అలాగే వీరిద్దరూ వేరే వాళ్లతో రిలేషన్?ని పెట్టుకున్నా ఎలాంటి గొడవలు లేకుండా యాక్సెప్ట్ చేస్తారు. ఈ రిలేషన్?షిప్?ని కమ్యూనికేషన్?తో, నమ్మకంతో ముందుకు తీసుకెళ్తారు. ఎలాంటి జెలసీ ఉండదు. ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులు సిటీకి దూరంగా, విదేశాల్లో ఉంటూ తమ ప్రేమను కొనసాగిస్తే దానిని లాంగ్ డిస్టెన్స్ రిలేషన్?షిప్ అంటారు. తమ శారీరక, మానసిక రిలేషన్?ని కాల్స్, మెసేజ్?లు, వీడియో చాట్స్?తో రిప్లేస్ చేస్తారు. వాళ్లు కలిసినప్పుడు ఆ మూమెంట్?ని సెలబ్రేట్? చేసుకుంటారు. ఇద్దరు ప్రేమించుకున్న వ్యక్తులు విడిపోయేంత గొడవపడిన మళ్లీ కలిసి ఉండడాన్ని లవ్ హేట్ రిలేషన్?షిప్ అంటున్నారు. వారిపై ప్రేమను, కోపాన్ని, ఫ్రస్టేషన్?ని కూడా ఒకేలా ఎదుటి వ్యక్తికి చూపిస్తారు. క్రిస్పీగా చెప్పాలంటే వారు ఒకరికొకరు అర్థంకారు. కానీ కలిసే ఉంటారు. విడిపోయి ఉండలేరు. ఆఫీస్ కోసం తర్వగా ఇంటి నుంచి బయల్దేరడం, ఆఫీస్? నుంచి లేట్?గా రావడం వల్ల వారికి ఆఫీస్? అన్ని రకాలుగా సేఫ్ అనిపిస్తుందని తెలిపారు. ఎక్కువ సమయం ఆఫీస్?లోనే గడపడం వల్ల బంధం పెరుగుతుందట. ఆఫీస్? ఒత్తిడిలో వారికి ఈ రిలేషన్ రిలీఫ్?ని ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే టెక్నాలజీ కూడా వీరి బాండింగ్ పెంచడంలో హెల్ప్ అవుతుందని.. ఇంట్లో ఉన్నా సరే ఆఫీస్ మీటింగ్ అంటూ.. వర్క్ కాల్స్ అంటూ రిలేషన్‌ని కంటిన్యూ చేయడం ఈజీ అవుతుందని గుర్తించారు. ఇంట్లో ఉండే సమయం తగ్గిపోవడం వల్ల లవ్ లైఫ్ కూడా తగ్గిపోతుంది. దానివల్ల ఆఫీస్ అఫైర్స్ పెరుగుతున్నాయట. అలాగే ఈఎంఐలు, పిల్లల టెన్షన్, ఇతర ఖర్చులు ఇంటికి వెళ్లాక పూర్తి రిలేషన్‌పై ప్రభావం చూపిస్తున్నాయట. అందుకే రిలీఫ్?కోసం ఇంటి బయట రిలేషన్‌ని కొనసాగిస్తున్నారట.

## మనిషి ప్రమేయం లేకుండానే

# ఒక్క నిమిషంలో 200 కార్లు పార్కింగ్..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్. పిపిపి విధానంలో ఇప్పటికే 10 అంతస్థుల పార్కింగ్ భవనం నాంపల్లిలో సిద్ధం చేసింది. దేశంలో మరెక్కడాలేని సరికొత్త కార్ పార్కింగ్ అనుభూతుని అతి త్వరలో హైదరాబాద్ నగరవాసులకు అందించబోతోంది. హైదరాబాద్ నగరం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అంతేస్థాయిలో జనాభా పెరుగుదల, వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. కారు పార్క్ చేయాలంటే నగరవాసులకు పట్టపగలు చుక్కలు కనిపిస్తున్నాయి. రద్దీ మాల్స్ లో అయితే సెల్లార్ లో కార్ పార్క్ చేయడం,పార్కింగ్ నుండి బయటకు తీయడం అంటే పద్మవ్యూహంలోకి వెళ్లి వచ్చామా అన్నంతలా నరకం చూస్తున్నారు. కారులో మనిషి లేకుండానే క్షణాల్లో కార్ పార్క్ చేయడం,పార్కింగ్ లొకేషన్ నుండి అంతే వేగంగా మనిషి లేకుండానే కారు ను పార్కింగ్ ఏరియా నుండి బయటకు తెచ్చేయడం ఈ మల్టీలెవిల్ ఆటోమేటెడ్ కార్‌పార్కింగ్ ప్రత్యేకత. ఈ తరహా అత్యా ధునికమైన మల్టీలెవిల్ జర్మనీ టెక్నాలజీ కార్ పార్కింగ్ విధానం మన దేశంలో మరెక్కడా లేదు. 2వేల చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో102కోట్లవ్యయంతో పబ్లిక్ ప్రవేటు భాగస్వామ్యంతో ఈ భవనం నిర్మించారు. నాంపల్లి మెట్రో స్టేషన్ నుండి గాంధీభవన్‌కు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన జర్మనీకి చెందిన నోవమ్ ఈ నిర్మాణ పూర్తి చేసింది. మొత్తం 15 అంతస్థుల భవనంలో 3 బేస్ మెంట్ లు, 7 పై అంతస్థులు మొత్తంగా 10అంతస్థులు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే కేటాయిం చారు. మిగతా ఐదు అంతస్థులలో రెండు సినిమా థియేటర్లు, ఆకట్టుకునే సిటీ వ్యూ, వినోదం పంచనున్నాయి.ఇక్కడ పూర్తిగా జర్మన్ టెక్నాలజీ ఆధారంగా పార్కింగ్ ప్రక్రియ ఉంటుంది. మీరు కారును ఈ నోవమ్ పార్కింగ్‌కాంప్లెక్స్ లోకి తీసుకురాగానే,ఇలా మీకు రైట్ సైడ్ కనిపిస్తున్న సెల్లార్‌కు వెళ్లేమార్గం ద్వారాకారును క్రిందకు తీసుకెళతారు. ఈ మార్గంలో కారు అలా వెళ్లిజస్టటర్న్ అవ్వ గానే అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కానర్ ఉంటుంది.

ఆస్కానర్ ద్వారా ఆటోమేటిక్‌గా మీకారు నెంబర్,వివరాలు పూర్తిగాస్కాన్ చేయడం తోపాటు,మీరు ఏనెంబర్ పార్కింగ్ మార్గం వద్దకు వెళ్లాలనే వివరాలతో,క్యూర్ కోడ్ కలిగిన స్లిప్‌వస్తుంది. క్యూఆర్ కోడ్‌ఉన్న స్లిప్‌లో సూచించిన ఇన్ గేట్ వద్దకు వెళ్లి,అక్కడ రౌండ్ సర్కిల్ గా కని పిస్తున్న ఈప్యాలస్ టేబుల్ పైన మీకారును వదిలేసి మీరు దిగిపోవచ్చు. మీరు కారును దీనిపై ఏ సైడ్ తిరిగి ఉన్నా ఇబ్బంది లేదు..

# పురుషుల కంటే ఉద్యోగ అవకాశాలు భారీగా కోల్పోనున్న భారత మహిళలు




హెచ్ -1 బివీసా లక్ష డాలర్లకు పెంచడంతో యువత ఉపాధిపై తీవ్ర ప్రభావం పడనుంది. మిగతా దేశాల మాట అటుంచితే.. ముఖ్యంగా భారత్ యువత ఉపాధిపై కోలుకోలేని దెబ్బ పడింది. మరీ ముఖ్యంగా మహిళల పరిస్థితి అగమ్యగోచరమైంది. మగవారికంటే ఎక్కువ చదువుకున్నా.. ఉద్యోగాల విషయంలో కంపెనీలు మగవారికే మొగ్గు చూపుతున్నాయి. దీంతో అమెరికాలో మహిళల ఉపాధి అవకాశాలు బాగా తగ్గే అవకాశం ఉందని పలు సర్వేలు వెల్లడించాయి.

ఉదాహరణకు హెచ్-1బి వీసా ద్వారా గతేడాది అమెరికు వెళ్లిన కార్మికుల్లో ఉద్యోగాలు కొనసాగించడానికి అవకాశం ఉన్న కార్మికుల్లో 74శాతం మంది పురుషులు ఉంటే.. 26 శాతం మంది మాత్రమే మహిళలున్నారు. ఇక జీతాల విషయానికొస్తే.. స్త్రీ-పురుష జీతాల్లో చాలా వ్యత్యాసం ఉంది. ఉదాహరణకు 2024 సంవత్సరం ప్రకారం చూస్తే.. ప్రారంభంలో కొద్దినెలల ఉద్యోగానికి (బోటమ్ క్వార్టర్ 25 శాతం)) మహిళల జీతం 77వేల డాలర్లు. అదే పురుషులకైతే 1,02,000 డాలర్లు. ఇక మిడిల్ వర్కర్ (50 శాతం) మహిళలకు 97వేల డాలర్లు, పురుషులకు 1,32,000 డాలర్లు. టాప్ క్వార్టర్ (75 శాతం) మహిళలకు 1,30,000 డాలర్లు, పురుషులకు 1,69,000 డాలర్లు సంపాదిస్తున్నారు. చదువు అయిపోగానే ఉద్యోగం చేసే మహిళలు, పురుషుల జీతాల్లో కూడాజీతాల వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది.

బోటమ్ క్వార్టర్ (25 శాతం) 71,000, పురుషులకు 80,000 డాలర్లు. మిడిల్ వర్కర్ (50 శాతం) మహిళలు 91,000 డాలర్లు, పురుషులు 99,000 డాలర్లు. ఇక టాప్ క్వార్టర్ అయితే మహిళలకు 1,25,000 డాలర్లు. పురుషులకు 1,31,000 డాలర్లు సంపాదిస్తున్నారు. పురుషుల కంటే.. మహిళలు చాలా తక్కువ జీతంతోనే పనిచేస్తున్నారు.

అమెరికాకు వెళ్లి ఉద్యోగం చేయాలని పురుషుల కంటే.. మహిళలే ఎక్కువ శాతం ఉంది ఉన్నారు. 35ఏళ్లలోపు మహిళలు 75శాతం మంది ఉంటే పురుషులు 65 శాతం మందే ఉద్యోగానికి మొ గ్గుచూపడం గమనార్హం. మహిళలు మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసినవారు 44 శాతం మంది ఉంటే.. పురుషులు 39 శాతమే.

అయితే బాగా చదువు కున్నప్పటికీ.. కంపెనీలు పురుషులకే మొగ్గుచూపడంతో.. మహిళల విద్యార్హతలు ఎక్కువ ఉన్నప్పటికీ ఉద్యోగావకాశాల్లో వారువెనక్కి తగ్గాల్సి వస్తోంది. ట్రంప్ తెచ్చినవలస విధానం వల్ల మహిళలకు ఉద్యోగ అవకాశాలు 60 శాతం ఉంటే.. పురుషులకు 75 శాతం పొందే అ వకాశం ఉంది సర్వేలు వెల్లడించాయి.

# ఎమ్మెల్యేలపై చర్యలు..!

**అమరావతి,తెలంగాణ దిశ :**అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన వైసీపీ 11మంది ఎమ్మెల్యేలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో ఆ పార్టీకి టెక్నికల్‌గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కలేదు. అయితే? సభలో నాలుగు పార్టీలు ఉండగా మూడు కూటమి మిత్రపక్షాలే. ఇక మిగిలి ఉంది మేమే కాబట్టి మాకు ఆ హోదా కావాలన్నది వైసీపీ డిమాండ్. ప్రధాన ప్రతిపక్ష హోదా ఎలాపడితే అలా ఇచ్చేసేదికాదని, సభా నియమాల ప్రకారం నడుచుకుంటూ అందుకు తగ్గట్టు జనం ఇచ్చిన తీర్పును బట్టే ఇచ్చేదన్నది ప్రభుత్వ వాదన. ఈ విషయంలో వైసీపీ కోర్టుకు వె ళ్ళినా లక్ష్యం మాత్రం నేరవేరలేదు. తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉండదు కాబట్టి మేం అసెంబ్లీకి రాబోమంటూ పట్టుదలగా ఉన్నారు. మాజీ సీఎం జగన్. ఈపరిస్థితుల్లో? వైసీపీ ఎమ్మెల్యేలకు కొత్త భయం పెరుగు తున్నట్టు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరిగే ప్రతీసారి వైసీపీ వాళ్లు సభకు రావాలి.. రాకుంటే చర్యలు తప్పవని అంటున్నారు స్పీకర్,డిప్యూటీ స్పీకర్. బడ్జెట్ సెషన్‌లో వైసీపీ సభ్యులు మమ అనిపి ంచినా? టెక్నికల్‌గా అవి కౌంట్‌లోకి రాలేదు. దీంతో వరుసగా 60 రోజులు సభకు హాజరుకాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవచ్చని తాజాగా హాట్ కామెంట్స్ చేశారు ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు.ప్రస్తుతం సెషన్ నడుస్తున్న క్రమంలో సభకు హాజరవకుంటే అనర్హత వేటు వేస్తామని, మీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు కూడా హెచ్చరించారు. ఇదే ఇప్పుడు పొలిటికల్ హాట్ అయ్యింది. తమ ఎమ్మెల్యేలపై చర్యల అంశంలో గతంలోనే స్పందించారు వైపీసీ అధ్యక్షుడు జగన్. వాళ్లకు బుద్ధి పుట్టినట్టు చర్యలు తీసుకోమనండి ఎవరు కాదన్నారంటూ రియాక్ట్ అయ్యారాయన. తాజాగా వైసీపీ ఎల్పీ సమావేశంలో కూడా ఇదే అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వాళ్ళు ఈ అంశాన్ని జగన్ ముందు ప్రస్తావించటంతో ఆయన కూడా గతంలో స్పందించిన తరహాలోనే చర్యలు తీసుకోనివ్వండి.. చూద్దాం అన్నట్టు తెలిసింది. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించటానికే కదా? మనం స మయం అడుగుతోంది. టెక్నికల్ రీజన్స్‌తో ప్రతిపక్ష హోదా ఇవ్వకపో యినా కనీసం నిర్దిష్ట సమయం ఇస్తామని కూడా క్లారిటీగా చెప్పడం లేదు? 40 శాతం ఓట్లు వచ్చిన మనల్ని సాధారణ సభ్యులుగా పరిగణి ంచి రెండు, మూడు నిమిషాల సమయం ఇస్తే సరిపోదు కదా..!

# రాజీనామాకు సిద్ధమౌతున్న మరో ఏడుగురు ఎమ్మెల్సీలు..?

**విజయవాడ,తెలంగాణ దిశ :**ఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితుల కొనసాగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూటమి టార్గెట్ చేస్తోంది. కూటమిని తట్టుకొని నిలబడాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే పోరాడుతోంది. ప్రభుత్వ వైఫల్యాలను వైసీపీ ఎమ్మెల్సీలు ఎండగడుతు న్నారు. మండలి చైర్మన్గా వైసీపీ నేత ఉండడంతో గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. మంత్రులు ధీటుగా బదిలిస్తున్నారు కానీ.. కూటమి ఎమ్మెల్సీ ల నుంచి ఆశించిన స్థాయిలో సహకారంఅందడం లేదు. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి శాసనమండలిపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున వైసీపీ ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఏడాది కిందట వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు ఇప్పుడు కూటమి బాటపడుతున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత దాదాపు ఆరుగురు వరకు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి. వారి రాజీనామాకు చైర్మన్ తెలపకపోవడంతో పొలిటికల్ జంక్షన్ లో నిలబడి పోయారు. అయితే ఇప్పుడు ప్రత్యేక వ్యూహంతో కూటమి ఆహ్వానించడంతో ఆ పార్టీలో చేరిపోయారు. అయితే మండలి పై పూర్తి పట్టు సాధించేందుకు చంద్రబాబు గట్టి ప్లాన్ వేసినట్లు సమాచారం. శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత ఉంది. 2027 నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో 58 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం అధికారికంగా తెలుగుదేశం పార్టీకి 10, జనసేనకు ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. అయితే మార్చిలో జరిగిన ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్సీలు కూటమికి సొంతమయ్యారు. ప్రస్తుతం శాసనమండలిలో టిడిపి కూటమి బలం 16 మంది ఎమ్మెల్సీలు. మరో ఏడుగురు ఎమ్మెల్సీ లు కూటమి పార్టీల్లో చేరారు. ఈ లెక్కన కూటమి బలం 23 కు చేరింది. ఇంకా చాలామంది ఎమ్మెల్సీలు టిడిపి కూటమి టచ్ లోనే ఉన్నారు. ఈ లెక్కన మరో ఏడుగురు ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకుంటే.. మండలిలో కూటమికి చేజిక్కినట్టే. మొన్న ఆ మధ్యన విజయనగరం జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్సీ టిడిపికి సహకరించారని అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన కోర్టుకు వెళ్లి ఎమ్మెల్సీ పదవిని తిరిగి పొందారు. టిడిపికి మద్దతు గానే ఉన్నారు.

# నేడు జిల్లా కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్




**(కుషాయిగూడ, తెలంగాణ దిశ)** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 15న కుషాయిగూడలోని మల్కాజిరి జిల్లా కోర్టు ఆవరణలో స్పెషల్ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి శ్రీమతి ఎస్ఎన్. శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ హాజరవు తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని కోర్టు భవన సముదాయాల్లో జరిగే ఈ స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్, వాహన ప్రమాదాలు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, భూ వివాదాల వంటి కేసులను ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకొని సత్వర న్యాయాన్ని పొందాలని ఆమె సూచించారు.

# నాగారంలో బిజెపి విజయోత్సవ సంబరాలు



**నాగారం, నవంబర్ 14 (తెలంగాణ దిశ):** బీహార్ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాగారంలోని రాంపల్లి చౌరస్తాలో బిజెపి శ్రేణులు శుక్రవారం విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. బిజెపి నాగారం మున్సిపల్ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాలకు నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ ఎక్స్ జడ్ పిటిసి మునిగంటి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ఫలితాల చూస్తుంటే నరేంద్ర మోడీ పట్ల ప్రజలు విశ్వాసం మరింత పెరిగిందన్నారు. నరేంద్ర మోడీ మరింత బాధ్యత యుతంగా భారతదేశంలో ఏకతాటిపైకి తేవడానికి సమిష్టి కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా సత్తా చాటుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కాప్రా,నవంబర్ 14 (తెలంగాణ దిశ):** కాప్రా మండల పరిధిలోని 95 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. కాప్రా తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బైరెడ్డి రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, బిఎ నవీన్ గౌడ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు 8 వేల కోట్లు మిగులు

**నెల్లూరు,తెలంగాణ దిశ :** దేశంలో నూతన జీఎస్టీ విధానం ఈరోజు నుంచి అమల్లోకి వచ్చింది. సామాన్యులకు ఊరటనిచ్చేలా అనేక వస్తువులపై జిఎస్టిని తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. చాలా రకాల వస్తువులను ఐదు శాతం జీఎస్టీ పరిధిలోకి రావడంతో వాటి ధర తగ్గనుంది. నూతన జీఎస్టీ విధానానికి సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక బుక్ లెట్ విడుదల చేశారు. ఇది పూర్తిగా తెలుగులోనే రూపొందించారు. మరోవైపు కొత్త జీఎస్టీ విధానం కారణంగా ఏపీ ప్రజలకు 8 వేల కోట్ల రూపాయల వరకు ప్రయోజనం అని ఏపీ వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు తెలిపారు.చాలా వస్తువులపై ప్రస్తుతం జీఎస్టీ 18% ఉంది. శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా వెన్న, నెయ్యి,పన్నీరు, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గనుంది. ప్యాకైజ్డ్ పాలు, పన్నీరు, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్ వాటిపై జీఎస్టీని 28% నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి భారీ ఉపశమనం. స్వీట్లు,చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్ మీద కూడా పన్ను ఐదు శాతానికి తగ్గనుంది. వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువులు, పురుగు మందులు, ట్రాక్టర్ల పై జీఎస్టి 15% నుండి ఐదు శాతానికి తగ్గించారు.ఇక ఏపీలో ప్రత్యేకంగా జీఎస్టీ తగ్గింపుతో చాలా రంగాలకు ఉపయోగం ఉంది. ముఖ్యంగా చేనేత, హస్తకళలకు సంబంధించి జీఎస్టీ తగ్గింపుతో చాలా రకాల ప్రయోజనాలు కలగనున్నాయి.

# సూక్ష్మ రుణాలు–నిలువు దోపిడీ..?

భర్త చేసిన అప్పు చెల్లించనందుకు కుప్పంలో 'శిరీష' అనే మహిళను నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లి చెట్టుకు కట్టేసి చిత్రహింసలు పెట్టారు. నన్ను క్షమించు నేను భరించలేక పోతున్నా అంటూ అప్పుల వారి వేధింపులకు ఉరివేసుకుని 'కృష్ణ ప్రియ' చనిపోయింది. ఆమె తాడేపల్లిలోని నులకపేటలో ఓ పూజారి భార్య. కాల్‌మనీ కాటుకు బలయ్యింది. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు భరించలేక రోజూ ఎక్కడో చోట మధ్యతరగతి కుటుంబాల వారు, యువకులు,
కౌలు రైతులు, చిరు వ్యాపారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అనేక కేసులు నమోదు కూడా కావడం లేదు. ఈ నేపథ్యంలో ఐద్వా జులై 29న విజయ వాడలో మైక్రో సంస్థల ద్వారా, పొదుపు గ్రూపుల నుండి ఇబ్బందులు ఎదుర్కుంటున్న బాధితుల బహిరంగ విచారణ నిర్వహిం చింది. దీనికి ముందు రాష్ట్రంలో మైక్రో ఫైనాన్స్ తీసుకున్న వారిపై సర్వే నిర్వహించింది.

సర్వే వివరాలు: 9 జిల్లాల నుండి ఈ సర్వే జరిగింది. ఇందులో 77 కుటుంబాలకు పురుషులు యజమానులు కాగా, 50 కుటుంబాలు స్త్రీల యాజమాన్యంలో (38 శాతం) ఉన్నాయి. కుటుంబ నిర్వహణలో స్త్రీల బాధ్యత పెరగడం గమనించవచ్చు. కోవిడ్ ముందు 54 మంది (41 శాతం) మహిళలు పనిలో ఉండగా కోవిడ్ తదనంతరం 76 (61 శాతం) మంది పనులు చేస్తున్నారు. పనులకు వెళ్ళాల్సిన ఆవశ్యకత పెరిగింది. కానీ వారికి తగినంత పని లేదు. ఇందులో నెలకు రూ. 10000 కంటే తక్కువగా ఆదాయం వస్తున్న కుటుంబాలు 101. 9 మంది అంటే 7 శాతం కుటుంబాలలో ప్రత్యేక ప్రతిభావంతులు ఉన్నారు. కేవలం 4 కుటుంబాలకు మాత్రమే భూమి ఉంది. 75 కుటుంబాలకు (57 శాతం) మాత్రమే సొంత ఇల్లు వుంది. పట్టణ ప్రాంత కుటుంబాలకు చెందిన 80 మందిలో 46 మంది జాబ్ కార్డు కోరుతున్నారు. 67 మందికి మైక్రో సంస్థలే ప్రధాన ఆర్థిక వనరు. 57 మంది పొదుపు గ్రూపుల కారణంగా జాతీయ బ్యాంకులలో రుణాలు ఎక్కువగా తీసుకోగలిగారు. అయినా వీరు కూడా అవసరం మేరకు, జాతీయ బ్యాంకుల నిబంధనల కారణంగా (హామీ లేకుండా) రుణాలు పొందలేక వడ్డీ వ్యాపారులను, మైక్రో సంస్థలను ఆశ్రయిస్తున్నారు.
ఇందులో 47 మంది లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకోగా 18 మంది రూ.2,50,000 లోపు, 35 మంది రూ. 2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. ఇందులో 56 శాతం మందికి ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో తెలియదు.

ఏ అవసరాల నిమిత్తం ఈ రుణాలు?: 37 మంది పిల్లల చదువుల కోసం, 25 మంది ఇంటి నిర్మాణం, మరమ్మతుల కోసం, 23 మంది గత అప్పుల చెల్లింపుల కోసం, 15 మంది వైద్యం కోసం అప్పులు చేశారు. మరొక షార్ట్ సర్వే ద్వారా 78 మంది అప్పుల వివరాలు కూడా సేకరించడం జరిగింది. ఇందులో 68 మంది డ్వాక్రా సభ్యులుగా ఉన్నారు. వీరిలో కుటుంబ ఖర్చుల నిమిత్తం 36, మంది ఇంటి నిర్మాణం కోసం 32, వైద్యం కోసం 21, పిల్లల చదువుల నిమిత్తం 19, వస్తువుల కొనుగోలు కోసం 5, కుటుంబ వేడుకలు కోసం ఇద్దరు అప్పులు చేశారు. ఒకటికి మించిన అవసరాల కోసం అప్పు చేసిన వారు కూడా ఉన్నారు. మైక్రో రుణాల చట్టం ప్రకారం ఏ విధమైన హామీ తీసుకోకూడదు. కానీ 73 మంది మహిళలు ఇంటి స్థలం (అసైన్డ్ కూడా), ఇల్లు, బంగారం ఇతర విలువైన వస్తువులు వాటితో పాటు రేషన్ కార్డు, ఆధార్, ఓటరు కార్డు వంటివి హామీగా ఇచ్చారు. ఆ తర్వాతే రుణాలు ఇచ్చారు. చట్ట ప్రకారం వారికి వచ్చే ఆదాయంలో సగం వరకు మాత్రమే అప్పు ఇవ్వాలి. వారు చెల్లించవలసిన వడ్డీ కూడా నెల ఆదాయంలో సగం మాత్రమే ఉండాలి. కానీ ఏ నిబంధనా పాటించడం లేదు. 2024 సెప్టెంబర్‌లో నాబార్డ్ ప్రకటించిన గ్రామీణ సర్వే నివేదిక ప్రకారం 40 శాతం ప్రజలకు రుణ భారం పెరిగింది. పొదుపు రేటు 2022లో 7 శాతం ఉండగా 2024 నాటికి 5 శాతానికి తగ్గింది.

2023 ఫిబ్రవరిలో ఎస్.కె.ఎస్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎ.పి కేసులో హైకోర్టు తీర్పు ఇస్తూ ఆర్బీఐ దగ్గర నమోదైన సంస్థలు ఏపీ చట్టం పరిధిలోకి రావని తీర్పు ఇచ్చింది. దీంతో తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడిగా 2010 మాదిరిగా అప్పులు, వడ్డీల వేధింపులు పెరిగాయి. ఇది ప్రజలను పీడిస్తున్న ముఖ్యమైన ఆర్థిక, సామాజిక సమస్యగా మారింది.

సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ గ్రామం నుంచి వచ్చిన ఒక మహిళ మాట్లాడుతూ ట్రాక్టర్ రుణం తీసుకున్న తమ కుటుంబం అనారోగ్యానికి గురై ఏ రకంగా దిక్కు లేని స్థితికి నెట్టబడిందో తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో 40 మంది చదవలేని వారు. విద్య లేని కారణంగా వారు రకరకాలుగా మోసపోతున్నారు. సరళీకరణ విధానాలు ఈ అప్పులు పెరగడానికి ప్రధాన కారణంగా సర్వేలో వెల్లడైంది. ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఖర్చవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చేది రూ.2 లక్షలకు మించదు. 37 మంది మహిళలు పిల్లల చదువుల కోసం రుణాలు తీసుకున్నారు. ఉచిత విద్య, నాణ్యమైన విద్య కనుమరుగయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదు. ఇంటర్ విద్య నుండి ప్రభుత్వ కాలేజీలు అందుబాటులో లేవు. 15 మంది వైద్యం కోసం రుణాలు తీసుకున్నారు. వైద్య ఖర్చులు పెరగడం వల్ల అప్పులు చేయవలసిన స్థితికి నెట్టబడుతున్నారు. ధరల పెరుగుదల, ఉపాధి లేకపోవడం కారణంగా కుటుంబంలో రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు చేయవలసి వస్తున్నది. కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వ విధానాలే ప్రజల అప్పులకు కారణమని ఈ సర్వే వివరాలు చాలా



స్పష్టంగా తెలియచేస్తున్నాయి. ఇది తీవ్రమైన సామాజిక, ఆర్థిక అభద్రతకు కారణమవుతున్నది.

అయితే అప్పులు తీర్చలేక జరుగుతున్న ఆత్మహత్యలను వ్యక్తిగతమైనవిగా చూస్తున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అప్పులు చేయడం సహజమైన విషయమే అన్నట్లు ప్రచారం చేస్తున్నది. నేటి భారత సమాజం శ్రమ దోపిడితో పాటుగా వడ్డీల రూపంలో కూడా పేదల మూలుగలు పీల్చుతున్నది. అవసరం ప్రజలదన్నట్లు చిత్రీకరిస్తున్నది. అప్పు అవసరంగా మారింది. అప్పు ఇచ్చేవారు చట్టానికి వ్యతిరేకంగా అదనపు వడ్డీలు వసూలు చేయడాన్ని, వేధించడాన్ని, అప్పుల ఊబిలోకి దించడాన్ని కూడా సహజంగా చూసేలా తయారైంది.

పైగా ప్రజలను జాయింట్ గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒకరు అప్పు చెల్లించ లేని స్థితి వస్తే ఇరుగు పొరుగు వారి చేతనే ఒత్తిడి చేయిస్తారు. అప్పుల పాలవుతున్న కుటుంబాలకు ఏ రకమైన మద్దతు లేని స్థితికి నెట్టబడుతున్నారు. ఎవరు మాత్రం ఏం చేస్తారు? అప్పు చేశాను కాబట్టి ఏదో ఒక విధంగా అప్పు తీర్చాల్సిందే అన్నంతగా లోబడిపోయే పరిస్థితులు సమాజంలో పెరిగాయి. దోపిడీని వ్యతిరేకించి ప్రజల పట్ల సానుభూతితో ఉండే వారు కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ మాయాజాలంలో పడిపోతారు. ఆ మాత్రం అప్పు ఇస్తున్నారంటూ దోపిడీదారుల పక్షం అవుతారు. ఇక పోలీసు, ప్రభుత్వ అధికారులు కూడా వారి పక్షమే. వడ్డీ వ్యాపార నిరోధ చట్టాలు నిర్వీర్యమవుతాయి.
కోర్టులు కూడా వ్యాపారుల వైపే!

చావులు తప్ప మార్గం లేదా?: మైక్రోఫైనాన్స్ బాధితుల ఆత్మహత్యలు పెరగడంతో 2011లో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మైక్రో ఫైనాన్స్ చట్టం చేయాల్సి వచ్చింది. దాంతో అదనపు వడ్డీల దోపిడీ నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందారు. ఇటీవల తమిళనాడులో ప్రజాసంఘాల, ఐద్వా తదితర సంఘాల ఆందోళన తదనంతరం 2025 ఏప్రిల్‌లో మైక్రోఫైనాన్స్ చట్టం చేశారు. వ్యక్తులుగా ఈ సమస్య పరిష్కారం చేసుకోవడం సాధ్యం కాదు. సామూహికంగా కదలాలి. ప్రజల కోసం పని చేసే అన్ని సంస్థలు వడ్డీ దోపిడీని అరికట్టేందుకు కదలాలి. బతకడం కోసం అప్పులు చేయాల్సి వస్తున్న ప్రభుత్వ విధానాలను నిలదీయాలి.

ఈ నేపథ్యంలో ఐద్వా రాష్ట్ర కమిటీ బాధిత మహిళలతో నిర్వహించిన ప్రజా విచారణ ఓ చిరు ప్రయత్నం. ఈ విచారణ ప్రభుత్వ బాధ్యతను ఎత్తిచూపింది. రుణ సంస్థల నియంత్రణ కీలకమని ఏకోన్ముఖంగా తీర్పు ప్రకటించారు. వేధింపులకు గురిచేస్తున్న కంపెనీలపై కేసులను నమోదు చేయాలి. చేయించాలి. అప్పులను రద్దు చేయాలి. అప్పులు అవసరం లేకుండా కుటుంబ నిర్వహణకు ప్రభుత్వం విద్యా, వైద్యం, ఇంటి నిర్మాణం లాంటి కనీస సదుపాయాలకు బాధ్యత వహించాలి. వడ్డీ లేని రుణాలు, సులభ వాయిదాలలో చెల్లించే విధంగా రుణ సదుపాయం ప్రభుత్వ బ్యాంకుల ద్వారా కల్పించాలి.

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ.. 88.73 వద్ద దేశీయ కరెన్సీ

ముంబై: ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్ ముందు భారతీయ కరెన్సీ రూపాయి వెలవెలబోతున్నది. పడుతూలేస్తూ సాగుతున్న రూపీ విలువ.. మంగళవారం ట్రేడింగ్‌లో మరో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 45 పైసలు నష్టపోయిన రూపాయి.. డాలర్‌తో పోల్చితే మునుపెన్నడూ లేనివిధంగా 88.73 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 88.82 స్థాయికి క్షీణించింది. అయితే తిరిగి కోలుకోవడంతో నష్టాల తీవ్రత తగ్గినట్టైంది. ఓవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హెచ్–1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచడంతో భారతీయ ఐటీ సేవల ఎగుమతులకు గట్టి దెబ్బే తగిలింది. మరోవైపు నిరంతరాయంగా దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ ఫండ్స్ తరలిపోతుండగా.. ఇంకోవైపు స్టాక్ మార్కెట్లు వరుస నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో రూపాయి జీవనకాల కనిష్ఠ స్థాయిలకు బలహీనపడింది. ఈ పరిణామాలన్నింటిపై ఇప్పుడు మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పెరిగిన హెచ్–1బీ వీసా దరఖాస్తు రుసుముతో మునుపటిలాగా భారతీయులు అమెరికాకు వెళ్లే వీలుండదని, ఇదే జరిగితే దేశంలోకి రెమిటెన్సులు తగ్గి డాలర్ల రాక పడిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. డాలర్‌కు డిమాండ్ అంతకంతకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. ఐటీ ఎగుమతుల పతనం, రెమిటెన్స్‌లకు బ్రేక్ వంటివి భారతీయ ఫారెక్స్ నిల్వలను ప్రభావితం చేస్తాయని, దీనికి రూపాయి నష్టాలు తోడైతే మరింత వేగంగా డాలర్లు కరిగిపోవచ్చని విశ్లేషిస్తున్నారు. సోమవారం కూడా డాలర్‌తో చూస్తే రూపాయి విలువ 12 పైసలు తగ్గిన సంగతి విదితమే. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూపాయి విలువ రూ.3కుపైగా నష్టపోవడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ 31న డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 85.64 వద్ద ముగిసింది. ఇప్పుడు 88.73 వద్ద ఉండగా.. గడిచిన దాదాపు ఈ 9 నెలల్లో 3.09 పైసలు పడిపోయినట్టైంది. ఈ క్రమంలో ప్రస్తుత పరిస్థితులు రాబోయే 3 నెలల్లో రూపాయి విలువను ఇంకా దిగజార్చగలవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలాఉంటే రూపాయి విలువ తగ్గినకొద్దీ దేశంలోకి జరిగే దిగుమతులు భారమైపోగలవు. ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీస్తే.. ధరల అదుపునకు ఆర్బీఐ వడ్డీరేట్లను మళ్లీ పెంచుతూపోవచ్చు. చివరకు దేశ ఆర్థిక వృద్ధే కుంటుపడే ప్రమాదం ఉందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. అమెరికా వీసా ఫీజు పెంపు.. భారతీయ మార్కెట్ సెంటిమెంట్లను దెబ్బతీసింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలకూ దారితీసింది. దీంతో రూపాయి ముస్ముందు సెషన్లలో ఇంకా బలహీనపడవచ్చని అనుకుంటు న్నాం. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో తగ్గుతున్న ముడి చమురు ధరలతో రూపాయికి కొంత బలం చేకూరే వీలుందని అంచనా. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం కూడా రూపాయి విలువను పెంచగలదు.



## ఏడాదిగా పసిడి నాన్ స్టాప్ ర్యాలీ

ఆభరణ ప్రియులకే కాదు, ఇన్వెస్టర్లు, చివరికి సెంట్రల్ బ్యాంకులకు సైతం పసిడిపై మక్కువ పెరిగింది. ఫలితంగా ఇటీవలి కాలంలో బంగారం ధరలు ఆకాశమే హద్దు అన్న రీతిలో ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ముఖ్యంగా 2025లోనే పసిడి ధర 50 శాతం, వెండి ధర 55 శాతం చొప్పున పెరిగాయి. బంగారం ధర గత డిసెంబర్ చివరికి ఉన్న రూ.78,950 నుంచి చూస్తే 10 గ్రాములపై నికరంగా రూ.39,950 ర్యాలీ చేసింది. వెండి సైతం కిలోకి నికరంగా రూ.49,900 మేర ఈ ఏడాది పెరిగింది. ఈక్విటీ, డెట్.. ఇలా ఏ ఇతర సాధనంతో పోల్చి చూసినా గడిచిన ఏడాది కాలంలో బంగారం, వెండి ముందు వెలవెలబోయాయి. గత ఐదేళ్లలో ఎంసీఎక్స్ మార్కెట్లో 24క్యారట్ బంగారం 112 శాతం ర్యాలీ చేసింది. 2020 సెప్టెంబర్ 19న రూ.51,169 వద్ద ఉంటే, ఇప్పుడు రూ.1,09,388కి చేరుకుంది. ఈ ర్యాలీ చూసి మరింత మంది ఇన్వెస్టర్లు బంగారం, వెండిలో పెట్టుబడులకు ముందుకు వస్తుండడం, సెంట్రల్ బ్యాంకులు సైతం డాలర్ స్థానంలో బంగారానికి వెయిటేజీ పెంచడం ధరలకు మరింత ఆజ్యం పోస్తోంది. గత ఏడాది కాలంలో డాలర్‌తో రూపాయి విలువ 83.48 నుంచి 88.73కు (6 శాతానికి పైన) పడిపోయింది. బంగారం దిగుమతులపై ఆధారపడడంతో రూపాయి బలహీనత దేశీయంగా అధిక ధరలకు కారణమవుతోంది. ఢిల్లీ మార్కెట్లో పసిడి, వెండి సరికొత్త జీవిత కాల గరిష్టాలను నమోదు చేశాయి. సోమవారం 10 గ్రాములకు పసిడి (99.9 శాతం స్వచ్ఛత) రూ.2,200 లాభపడగా, మంగళవారం మరో రూ.2,700 పెరిగి రూ.1,18,900 స్థాయికి చేరింది. డాలర్‌తో రూపాయి బలహీనత నేపథ్యంలో బంగారంలో పెట్టుబడుల డిమాండ్ పెరిగినట్టు ట్రేడర్లు చెబుతున్నారు. ఢిల్లీ మార్కెట్లో వెండి కిలోకి రూ.3,220 పెరిగి రూ.1,39,600 స్థాయిని తాకింది. అంతర్జాతీయంగా చూస్తే కామెక్స్ ఫ్యూచర్స్‌లో పసిడి ఔన్స్‌కు 36 డాలర్ల వరకు పెరిగి 3,811 డాలర్లకు చేరుకుంది. వచ్చే ఏడాది కాలంలో బంగారం ధరలు 15%–%20 శాతం మేర పెరగొచ్చని త్రివేష్ అంచనా వేశారు. "ఫెడ్ వడ్డీ రేట్ల కోతను కొనసాగిస్తే, డాలర్ బలహీన పడుతుంది. ఇది బంగారం ధరలు పెరిగేందుకు మద్దతునిస్తుంది"అని పేర్కొన్నారు. తక్కువ వడ్డీ రేట్లు ఎక్కువ కాలం కొనసాగితే, ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులకు డిమాండ్ సంస్థాగతంగా కొనసాగుతుందని, అటువంటి పరిస్థితుల్లో వచ్చే ఐదేళ్లలో 10 గ్రాముల పసిడి ధర రూ.1.7 లక్షలకు చేరుకోవచ్చని మనీష్ శర్మ అంచనా వేశారు. 2026 మధ్య నాటికి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 4,000 డాలర్లను అధిగమించొచ్చన్నారు. 2%–%5 ఏళ్లలో 5,000 డాలర్లకు వెళ్లొచ్చని (రూ.1,50,000%–%1,70,000) చెప్పారు. జెఫరీస్ ఈక్విటీ స్ట్రాటజీ గ్లోబల్ హెడ్ క్రిస్టోఫర్ ఉడ్ సైతం బంగారం ధరలు ఇక్కడి నుంచి మరింత పెరగొచ్చని



అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో ఔన్స్‌కు 6,600 డాలర్లకు చేరుకోవచ్చని (ఇక్కడి నుంచి 70 %కి పైన, అంటే మన దగ్గర రూ. 2 లక్షలు) అంచనా వేశారు. కరోనా విపత్తు నుంచి పుత్తడి ధరల పెరుగుదల మొదలైంది. ఆ తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలు పెట్టడం, మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్%–%పాలస్తీనా%–%ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇవన్నీ భౌగోళికంగా అనిశ్చితులను రాజేశాయి. గతేడాది రెండో పర్యాయం అమెరికా అధ్యక్ష పీఠమెక్కిన డోనాల్డ్ ట్రంప్ సుంకాల పోరుకు తెరతీయడం విలువైన లోహాలకు డిమాండ్‌ను మరింత పెంచింది. సంప్రదాయ డెట్, ఈక్విటీల స్థానంలో ఇన్వెస్టర్లు సురక్షిత సాధనమైన బంగారంలోకి పెట్టుబడులను పెంచుతూ రావడం ధరలకు మద్దతుగా నిలుస్తోంది. అమెరికా రుణ భారం భారీగా పెరిగిపోయిన తరుణంలో డాలర్‌కు బదులు సెంట్రల్ బ్యాంకుల బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇస్తుండడంతో పసిడి ధరలు దిగొస్తాయన్న అంచనాలు తలకిందులవుతున్నాయి. గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు ధరలకు ప్రేరణనిస్తున్నట్టు ఆనంద్‌రాఠి షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్ కమోడిటీ విభాగం ఏవీపీ మనీష్ శర్మ చెప్పారు. '2005లో 24క్యారట్ బంగారం ధర (10 గ్రాములు) రూ.7,000 వద్ద ఉంది.
2010 నాటికి రూ.18,500కు పెరిగింది. 2015లో రూ.26,300 వద్ద ఉంది. 2025 సెప్టెంబర్‌లో రూ.1,18,000కు చేరుకుంది. ఈ ఏడాది ఆగస్ట్‌లో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు 36 శాతం పెరిగాయి. ఈ ట్రాక్ రికార్డును పరిశీలిస్తే దీర్ఘకాలంలో బంగారం బలంగా నిలబడుతుంది' అని చెప్పారు. యూఎస్‌లో లిస్టెడ్ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు 215 బిలియన్ డాలర్లకు చేరినట్టు శర్మ తెలిపారు.

## ప్రతీ రియల్‌ఎస్టేట్ ప్రాజెక్ట్‌కు క్యూఆర్ కోడ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా) సాంకేతికతను మరింత బలోపేతం చేయనుంది. గృహ కొనుగోలుదారులకు, పెట్టుబడిదారులకు పారదర్శక, వేగవంతమైన సేవలను అందించేందుకు సాంకేతికతను వినియోగించనుంది. ఇందులో భాగంగా టీజీ రెరా కార్యాలయంలో కియోస్క్‌ను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎలాగైతే బ్యాంకింగ్ రంగంలో కియోస్క్‌లు చిన్నపాటి బ్యాంక్ అవుట్‌లెట్ లాగా పనిచేస్తాయో.. అదే తరహాలో కస్టమర్లు టీజీ రెరా సేవలన్నీ ఈ కియోస్క్ ద్వారా పొందే వీలుంటుంది. గృహ కొనుగోలుదారులు టీజీ రెరా కార్యాలయాన్ని నేరుగా సందర్శించే అవసరం లేకుండా టీజీ రెరా ప్రాథమిక సేవలన్నీ ఈ కియోస్క్ ద్వారా అందుకోవచ్చని ఓ టీజీ రెరా అధికారి తెలిపారు. ఇది అందుబాటులోకి వస్తే దేశంలో రెరా కియోస్క్ ఏర్పాటు చేసిన తొలి, ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. టీజీ రెరా మొబైల్ అప్లికేషన్ (యాప్)ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. సాంకేతిక అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, ఏప్రిల్‌లో యాప్ అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. దీంతో పాటు క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని టీజీ రెరా అధికారులు నిర్ణయించారు. నిర్దిష్ట ప్రాజెక్ట్ సమాచారమంతా ఈ క్యూఆర్ కోడ్‌లో నిక్షిప్తమై ఉంటుంది. ప్రాజెక్ట్‌కు బయట వీక్షకులకు కనిపించేలా క్యూఆర్ కోడ్‌ను డిస్ప్లే




చేయాల్సి ఉంటుంది. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు ప్రాజెక్ట్ డెవలపర్, ప్రమోటర్, అపార్ట్‌మెంట్ల సంఖ్య, అనుమతులు.. ఇలా ప్రాజెక్ట్ గురించి సమస్త సమాచారం ఇట్టే తెలిసిపోతుంది.
డెవలపర్లు ప్రాజెక్ట్ ప్రమోషన్, అడ్వర్టయిజింగ్ సందర్భాలలో క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా పబ్లిష్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే మహారాష్ట్రలో 2023 ఆగస్టులో మహా రెరా ఈ క్యూఆర్ కోడ్‌లను ప్రవేశపెట్టింది. 2017 జులైలో మొదలైన టీజీ రెరాలో ఇప్పటివరకు 10,043 ప్రాజెక్ట్‌లు నమోదయ్యాయి. 4463 మంది స్థిరాస్తి మధ్యవర్తులు, ఏజెంట్లు రిజిస్టరయ్యారు. అలాగే ఇప్పటివరకు టీజీ రెరాకు 2,340 ఫిర్యాదులు అందగా.. సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్, జయత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వైవీఆర్ కన్‌స్ట్రక్షన్స్, సత్యనారాయణ మూల, శ్రీఅమేయా కన్‌స్ట్రక్షన్స్, శ్రీనివాస్ కాకర్ల ఏడుగురు ప్రమోటర్లు/ ఏజెంట్లను డిఫాల్టర్లుగాగుర్తించారు. 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించేనివాస, వాణిజ్య ప్రాజెక్టలతో పాటు 8, అంతకంటే ఎక్కువ అపార్ట్‌మెంట్లు, నిర్మాణాలను టీజీ రెరాలో నమోదు చేసుకోవాల్సిందే.

# జిల్లాల్లో కదులుతున్న బిఆర్ఎస్ పునాదులు!




## ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్ఎస్ లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకో ణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసులకు సంబంధించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది.నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయిలో నేతలు అపసోపాలు పడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బిఆర్ఎస్ పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండోశ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బిఆర్ఎ స్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారిలో బిఆర్ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోం ది. ఈ నేపథ్యంలోనే పలువురు బిఆర్ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరి లక్ష్యంగా తన అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో జరుగుతుందన్న ప్రచారం మాత్రం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతో పాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం.పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని ఆయన అనుచరులు వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు. ఇకపోతే అవినీతి కేసుల్లో కెటిఆర్, హరీష్ రావులు అరెస్ట్ అయితే పరిస్థితి మరింత తారుమారు కావచ్చు.

# 'బర్లీ'పై నిషేధం.. 'వర్జీనియా' కుదింపు!

### - గందరగోళంలో పొగాకు రైతులు
### - ఏయే పంటలు వేయాలో, ఎంత ధర ఇస్తారో ప్రకటించని ప్రభుత్వం



**ఒంగోలు,తెలంగాణ దిశ :**ఈ ఏడాది బర్లీ పొగాకు సాగుపై ప్రభుత్వం నిషేధం విధించింది. వర్జీనియా పొగాకు సాగు లక్ష్యాన్ని కుదించింది. అయితే, వీటికి ప్రత్యామ్నాయంగా ఏ పంటలను సాగు చేయాలో, వాటికి ఎంత ధర కల్పిస్తారో, ఏ మేరకు కొంటుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. దీంతో, పొగాకు రైతులు అయోమయంలో పడ్డారు. గత సీజన్లో పండించిన పొగాకు కొనుగోళ్లు నేటికీ కొనసాగుతున్నాయి. మార్చిలో వర్జీనియా పొగాకు వేలం మొదలైంది. ఇప్పటివరకూ 96 మిలియన్ల కొనుగోలు జరగ్గా, ఇంకా 62 మిలియన్ల రైతుల వద్దే ఉంది. సగటు ధర రూ.236. వ్యాపారులు సిండికేటై తక్కువ ధరకే నాణ్యమైన పొగాకు 80 శాతంపైగా కొనేశారు. తక్కువ ధరకు బ్రైట్ గ్రేడును ఈపాటికే రూ.220కు ఎక్కువ శాతం కొనుగోలు చేశారు. ఇప్పుడు ఎక్కువ శాతం లోగ్రేడు వస్తోంది. రైతుల వద్ద బ్రైట్ గ్రేడ్ పది శాతం ఉంది. ఇప్పుడు గరిష్ట ధర రూ.300 దాటింది. కొనుగోళ్లు పూర్తయ్యాక ధర పెంచినా ఉపయోగం లేదని రైతులు వాపోతున్నారు. లోగ్రేడ్ 40 శాతం వరకూ ఉంది. దీనిని కిలోను రూ.120 చొప్పున మాత్రమే కొంటున్నారు. లోగ్రేడుకు రూ.200 ధర ఇస్తే తప్ప గిట్టుబాటు కాదని రైతులు అంటున్నారు.

ప్రస్తుతం మార్కెట్ సంక్షోభానికి పరిష్కారం చూపకుండానే మళ్లీ ఈ ఏడాది పొగాకు పంట లక్ష్యం ఖరారైంది. పొగాకు బోర్డు గతేడాది 167 మిలియన్ కిలోల వర్జీనియా పొగాకు సాగుకు అనుమతి ఇచ్చింది. ఈ ఏడాది 142 మిలియన్ కిలోలకే పరిమితం చేసింది. సాగు లక్ష్యాన్ని గతం కన్నా తగ్గించి బ్యారన్‌కు 35 క్వింటాళ్లను అనుమతిం చింది. ప్రత్యామ్నాయ పంటలు పండించాలని సూచించిన ప్రభుత్వం మార్కెట్ సమస్యలు రాకుండా చూస్తుందా? ఇతర సమస్యలు పరిష్కరిస్తుందా? అనే ప్రశ్నలకు నేటికీ స్పష్టత లేదు. దీంతో, పొగాకు తగ్గించిన చోట, బర్లీ పూర్తిగా ఆపేసిన ప్రాంతాల్లో ఏ పంటలు వేసుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో పొగాకు బదులు శనగ వేయగా దానికీ ధర రాలేదు. మిర్చి వేయగా, దీని పరిస్థితి అదే విధంగా ఉంది. మొక్కజొన్న వేసినా దానికీ ధర తగ్గింది.

దిక్కుతోచని స్థితిలో బర్లీ పొగాకు రైతులు: బాపట్ల జిల్లాలో బర్లీ పొగాకు ఎక్కువగా ఉంది. ప్రకాశంలో కొద్దిగా ఉంది. ఈ ఏడాది 80 మిలియన్ కిలోల వరకూ బర్లీ పొగాకు పండినట్లు అంచనా. వ్యాపారులు కొనలేదు. రైతులు, ప్రతిపక్షాల ఆందోళన మేరకు ప్రభుత్వం మార్కెఫెడ్‌ను రంగంలోకి దించింది. కొనుగోళ్ల ప్రారంభించిన మార్క్‌ఫెడ్ వ్యాపారులవైపే చూస్తోంది. కొనుగోళ్లలో వేగం లేదు. రైతులకు దశల వారీగా డబ్బులు ఇస్తున్నారు. ఇప్పటి వరకూ 20 మిలియన్లు కొనుగోలు చేసినట్లు అంచనా. ఇంకా 50 మిలియన్లుకుపైగా ఉంది. కొంత వ్యాపారులు కొంటున్నారు. బర్లీ పొగాకును ఇళ్ల వద్ద, ఆరుబయట రైతులు ఉంచారు. వర్షాలతో వీరు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది బర్లీ పొగాకు సాగుపై నిషేధం విధించింది.


# ఆలయాల సందర్శనకు రైలు రెడీ



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**దక్షిణాదిన పుణ్య క్షేత్రాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే దక్షిణాదిన ఉండే అనేక పుణ్య క్షేత్రాలకు నిత్యం దేశం నలు మూలల నుంచి ప్రజలు వచ్చి వెళుతుంటారు. అయితే దక్షిణమధ్య రైల్వే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు గుడ్‌న్యూస్ చెప్పింది. జ్యోతిర్లింగ దివ్య దక్షిణ యాత్ర పేరుతో ప్రత్యేక రైలును నడపనుంది. ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును నడపనుంది. ఈ నెల 23వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమయ్యే గభారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు దక్షిణాదిన ఉన్న అనేక ఆలయాలను చుట్టివస్తుంది. ఈ ప్రత్యేక రైలు అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమా రి, త్రివేండ్రం, తిరుచ్చిలోని రంగనాథస్వామి ఆలయం, తంజావూ రులోని బృహదీశ్వర ఆలయాలను దర్శించుకునే వీలుంది. సికింద్రాబాద్ నుంచి బయలుదేరి జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు ఁ రేణిగుంట వంటి ముఖ్యమైన స్టేషన్లలో మార్గ మధ్యంలో ఇరువైపులా ప్రయాణికుల కోసం రైలు ఎక్కేందుకు వీలుంది. ఈ యాత్ర మొత్తం ఏడు రాత్రులు, ఎనిమిది రోజుల వ్యవధిలో సాగుతుంది. ఇందులో అన్ని ప్రయాణ సౌకర్యాలు (రైలు మరియు రోడ్డు రవాణాతో సహా), వసతి సౌకర్యం, బోజన వసతిని కూడా కల్పిస్తారు. తిరువణ్ణామలై - అరుణాచలం ఆలయం రామేశ్వరం-రామనాథ స్వామి ఆలయం మధురై - మీనాక్షి అమ్మన్ ఆలయం కన్యాకుమారి - రాక్ మెమోరి యల్, కుమారి అమ్మన్ ఆలయం త్రివేండ్రం-శ్రీ పద్మనాభస్వామి ఆలయం తిరుచ్చి - శ్రీ రంగనాథస్వామి ఆలయం తంజావూరు - బృహదీశ్వర ఆలయం టూర్ ధర ఒక్కొక్కరికి స్లీపర్ క్లాస్ లో పద్నాలుగువేలు, థర్డ్ ఏసీ టిక్కెట్ ధర 22,500 రూపాయలు, సెకండ్ ఏసీ టిక్కెట్ ధర 29,500 రూపాయలుగా నిర్ణయించా రు. దక్షిణ మధ్య రైల్వే నుంచి ఈ రైలులో దక్షిణ భారతంలోని ఆలయాలను దర్శించుకునేందుకు టిక్కెట్లను బుక్ చేసుకోవాలంటే 9701360701, 9281030726, 9281030 740, 9281 495845 నంబర్లలో సంప్రదించవచ్చు.

# రాజారెడ్డి.. వర్సెస్ జగన్





**కడప,తెలంగాణ దిశ:**రాజకీయ పార్టీల్లో లెగసీ కంటిన్యూ చేయడానికి అన్నా చెల్లెళ్లు పోటీ పడుతున్నారు. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి రాజకీయ వారసత్వంపై కుటుంబాల్లోనే విభేదాలు తలెత్తాయి. అయితే తండ్రి నుంచి సంక్రమించిన రాజకీయాలకు వారసుడెవరు? అనేది నిర్ణయించేది నేతలు కాదు.. ఆ కుటుంబం కాదన్నది మర్చిపోతున్నా రు. వారసుడు తామేనంటూ ప్రకటనలు చేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ లోనూ కల్వకుంట్ల కవిత, కేటీఆర్ ల మధ్య విభేదాలు తలెత్తాయి. కేవలం రాజకీయ ఆధిప త్యం కోసమే ఈ కీచులాటలని చెప్పకతప్పదు. ఆంధ్రప్రదేశ్ లోనూ ఎప్పటి నుంచో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వంపై యుద్ధమే జరుగుతుంది. వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ ల మధ్య వార్ నడుస్తుంది. తాజాగా వైఎస్ రాజారెడ్డి వైఎస్ వారసుడంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ వారసత్వంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది. సాధారణంగా తండ్రి మరణించిన వెంటనే రాజకీయ వారసత్వం కోసం కొందరు పోటీ పడతారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కూడా ఇందిరా గాంధీ మృతి తర్వాత రాజీవ్ గాంధీ, రాజీవ్ గాంధీ మరణం తర్వాత రాహుల్ గాంధీ వారసులుగా నిలిచారు. మేనకా గాంధీ వారసత్వం పై విభేదించారు. మేనకాగాంధీ తన వారసుడిగా వరుణ్ గాంధీని రంగంలోకి దించారు. అయితే చివరకు రాజకీయ వారసత్వం సోనియాగాంధీ ఇంటికి చేరుకుంది. మేనకా గాంధీ బీజేలో చేరిపోయారు. ఇక ప్రియాంక ఉన్నప్పటికీ ఆమె వారసత్వం జోలికి పోలేదు. అన్న రాహుల్ గాంధీ మాత్రమే వారసత్వం చేపట్టాలని చెబుతుంది. తమిళనాడులో కరుణానిధి మరణం తర్వాత స్టాలిన్, ఆళగిరి మధ్య వారసత్వ పోరు ప్రారంభమయినా పార్టీతో పాటు అధికారం కూడా స్టాలిన్ చేతుల్లోకి వచ్చింది. ఆళగిరి కనిపించడం లేదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్నారు. ఆయనను జనం ఆదించారు. 2019 ఎన్నికల్లో అధికారాన్ని కట్టబెట్టారు. అయితే ఇప్పుడు వైఎస్ వారసుడు వైఎస్ రాజారెడ్డి అంటూ తన కుమారుడిని రంగంలోకి దించారు. అయితే రాజారెడ్డి ఇంటిపేరు వైఎస్ కాదంటూ వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. తన భర్త ఇంటి పేరు కుమారుడికే వస్తున్నా వైఎస్ ట్యాగ్ లైన్ వదలడానికి షర్మిల ఇష్టపడటం లేదు. తన కుమారుడికి రాజారెడ్డి అని వైఎస్ నామకరణం చేశారంటూ గుర్తు చేస్తున్నారు. అయితే రాజారెడ్డిని గుర్తించాల్సింది వైఎస్ కుటుంబ సభ్యులు కాదు.. షర్మిల అభిమానులు కాదు.. వైసీపీ వీరాభిమానులు కూడా కాదు. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం చేసి వస్తే ఆయనను నేతగా గుర్తించాల్సింది ప్రజలు మాత్రమేనన్న విషయం మరిచిపోయి వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బహిరంగంగానే వినిపిస్తున్నాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంత కాలం కాంగ్రెస్ లోనే ఉన్నారు. పదవి ఉన్నా లేకున్నా ఆయన పార్టీని వీడలేదు. చివరకు రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. కానీ వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీకి షిఫ్ట్ అయింది. అంటే వైఎస్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఎక్కువ మంది వైఎస్ వారసుడిగా నాడు జగన్ ను గుర్తించారు. ఇప్పుడు కూడా రాజారెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ వారసుడిగా షర్మిల ప్రకటించుకుంటే చాలదు. రేపు రాజారెడ్డి జనంలోకి వచ్చినప్పుడు ఆయనకు కనిపించే ఆదరణ, ఆయన సాధించే గెలుపులు వంటివి మాత్రమే వైఎస్ వారసుడు ఎవరన్నది తేల్చనున్నాయి. వారసత్వంపై చర్చ జరుగుతుండటం విచిత్రమనే అనుకోవాలి. వైఎస్ షర్మిల కూడా తాను గత ఐదేళ్ల నుంచి సాధించింది రాజకీయాల్లో ఏమీ లేదని, రాజారెడ్డిని కూడా ఈ మురికి కూపంలోకి ఎందుకు తెస్తున్నారంటూ సోషల్ మీడియాలో వైఎస్ అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

# అమరావతిపై మద్దతుగా వైసీపీ..



**అమరావతి,తెలంగాణ దిశ :**మూడు రాజధానుల పేరుతో చేసిన రాజకీయం ఘోరమైన ఓటమిని తెచ్చిపెట్టడంతో వైసీపీ పునరాలోచనలో పడింది. ఓ వైపు అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతూండటం, నిధుల కొరత లేకపోవడంతో మరో మూడేళ్లలో అమరావతి పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధానమైన ప్రభుత్వ భవనాలన్నీ పూర్తవుతాయి. మౌలిక సదుపాయాలు ఏర్పడతాయి. అదే సమయంలో పెద్ద ఎత్తున ప్రైవేటు పెట్టుబడులును తెచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. క్వాంటమ్ వ్యాలీ, యూనివర్శిటీలు సహా పెద్ద పెద్ద సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఈ పరిణామాలతో వైసీపీ వ్యూహం మార్చుకున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్ర కో-ఆర్డినేటర్ మరియు మాజీ మంత్రి సజ్జల రామకృష్ణ రెడ్డి మంగళగిరిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో మాట్లాడుతూ, "వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే, అమరావతి రాజధానిగా కొనసాగుతుంది. ముఖ్యమంత్రి జూ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోనే నివసిస్తారు, విశాఖపట్నంకు వెళ్లరు" అని వ్యాఖ్యానించారు. గతంలో విశాఖపట్నంకు మారాలని ఆలోచించామని, కానీ అది సాధ్యం కాలేదనన్నారు. మూడు రాజధానులను ప్రజలు వద్దన్నారని అందుకే తాము పునరాలోచిస్తున్నామన్నారు. "లక్షల కోట్ల అప్పులు చేసి అమరావతి కట్టడానికి మేము వ్యతిరేకమే. బెజవాడ-గుంటూరు మధ్య రాజధాని నిర్మిస్తే రెండు నగరాలు బాగా అభివృద్ధి చెందేవి" అని సజ్జల వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అమరావతి అభివృద్ధి పేరుతో చంద్రబాబు నాయుడు తన అనుచరులకు మాత్రమే ప్రయోజనం చేయాలని కుట్ర పన్నారు. మేము మళ్లీ రాజకీయంలోకి వస్తే, అమరా వతి ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తాము, కానీ రాజధాని భావనను మార్చకుండా ప్రజల అభివృద్ధికి ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. కొండవీటి వాగులో అమరావతిని నిర్మిస్తున్నారని.. మునిగిపోయే చోట నిర్మిస్తున్నా రన్నారు. అమరావతి ఒక్కటే రాజధాని కాదు ..గుంటూరు- విజయవాడ మధ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాము .. అధికారంలోకి వస్తామని వ్యాఖ్యానించారు. రాజధాని అంశంపై వైసీపీలో గందరగోళం ఏర్పడినట్లుగా కనిపిస్తోంది. మూడు రాజధానులు వదిలేసి, అమరావతిని ఒప్పుకున్నట్టు కనిపించడంతో, పార్టీ కార్యకర్తలు తమ విధానం మారిందా అని వాకబు చేస్తున్నారు.వైసీపీ నేతలు అనుకున్నట్టుగా రెండోసారి అధికారం దక్కలేదు. కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి నిర్మాణంలో కదలిక వచ్చింది. జంగిల్ కటింగ్ పూర్తయింది. భవనాల నిర్మాణం మళ్లీ ప్రారంభమైంది. దీనికి తోడు కేంద్రంలో కూటమికి విపరీతమైన ప్రాధాన్యం లభిస్తూ ఉండడంతో రాజధాని నిర్మాణానికి భారీగా నిధులు వస్తున్నాయి. ఈ నిధులతో అద్భుతమైన భవనాలు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణంలో పెడుతున్న భారీ ఖర్చును వైసీపీ నేతలు తప్పుపడుతున్నారు. ముఖ్యంగా వైసీపీలో కీలకంగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వ వ్యవహారాన్ని ఎండగడుతున్నారు.అమరావతి లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే సరిపోతుంది. అంతేగాని కోట్లకు కోట్లు పునాదుల్లోనే ఖర్చు చేస్తే ఉపయోగం ఉండదు. దీనివల్ల రాజధాని నిర్మాణం బారమవుతుంది. అమరావతి పూర్తిస్థాయిలో నిర్మాణం కావాలంటే 20 సంవత్సరాల వరకు పడుతుంది. అప్పటివరకు ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులు మొత్తం దీనికి ఖర్చు చేస్తామంటే ఎలా? అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేస్తే సహకరిస్తాం. నిర్మాణ విషయంలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే వ్యతిరేకిస్తాం. అప్పుడు రాజధాని నిర్మాణాల్లో పునరేకీకరణ అంశాన్ని పరిశీలిస్తాం. ఒకవేళ మేము అధికారంలోకి వస్తే అమరావతి కేంద్రంగానే పరిపాలన సాగిస్తాం. మూడు రాజధానుల అంశాన్ని పరిశీలనలోకి తీసుకోబోమని" సజ్జల పేర్కొన్నారు.సజ్జల చేస్తున్న వ్యాఖ్యలు ఏపీ రాజకీయాలలో మంటలు పుట్టించాయి.. టిడిపి నేతలు సజ్జల వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు."అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అన్నారు. విశాఖపట్నం కేంద్రంగాపరిపాలన సాగిస్తామన్నారు. అమరావతిని పడుకోబెట్టారు. మిగతా ప్రాంతాలలో పెద్దగా భవనాలు నిర్మించలేదు. ప్రభుత్వపరంగా కార్యక్రమాలను వేగవంతం చేయలేదు. చివరికి ఇప్పుడేమో అమరావతి కేంద్రంగానే పరిపాలన సాగిస్తాం అని చెబుతున్నారు. మూడు రాజధానుల విషయంలో వెనక్కి తగ్గారు. అప్పట్లో విపరీతంగా ఖర్చు పెట్టారు. వైసిపి నిర్లక్ష్యం వల్ల అమరావతి ప్రాంతంలో జంగిల్ విపరీతంగా పెరిగింది. దానిని నిర్మూలించడానికి చాలావరకు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఒకవేళ నాటి ప్రభుత్వం గనుక పకడ్బందీగా వ్యవహరించి ఉంటే ఇక్కడదాకా వచ్చి ఉండేది కాదు కదా అని" టిడిపి నేతలు అంటున్నారు.

# కొత్త జిల్లాలపై ఫైనల్ కసరత్తు!

**కాకినాడ,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు, ఉన్న జిల్లాల సరిహద్దుల మార్పు, మండలాలు, గ్రామాల సర్దుబాట్లు, పేర్ల మార్పు వంటి అంశాలపై అధ్యయనం చేయడానికి ఏడుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ సబ్ కమిటీ కసరత్తు చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన జిల్లా విభజనలో ఏర్పడిన గందరగోళాన్ని సరిచేయడం, ప్రజల సౌకర్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యాలుగా మార్పు, చేర్పులపై ఆలోచనలు చేస్తున్నారు. ప్రజా అభిప్రాయాలను సేకరించి, శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరణ చేయాలని కమిటీ పనిచేస్తోంది.కానీ మొత్తం ఏడుగురు మంత్రులతో ఏర్పాటు చేశారు. కలెక్టర్లు, ప్రజల నుంచి సూచనలు సేకరించడంలో కమిటీ పాల్గొంటుంది.

గత ప్రభుత్వం జిల్లాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజాభిప్రాయాలను పట్టించుకో?కండా ..అసమంజసమైన సరిహద్దులతో జిల్లాలను ఏర్పాటు చేశారన్న అభిప్రాయం ఉంది. రంపచోడవరం నుంచి జిల్లా కేంద్రానికి 187 కి.మీ. దూరం ఉంది. దీని వల్ల గందరగోళం ఏర్పడింది. ఇప్పుడు ఇవి సరిచేయడానికి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే సరిహద్దులు , పేర్ల మార్పుపైనా కసరత్తులు చేస్తున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు మార్చడం, పేర్లు మార్చడం. ప్రజల నుంచి వచ్చిన డిమాండ్‌ల ఆధారంగా సాధ్యాసాధ్యాలను పరిశీలిం చనున్నారు. ఇతర జిల్లాల్లో సరిహద్దులు మార్చే ప్రతిపాదనలు ఉన్నాయి. అద్దంకి (బాపట్ల జిల్లా), కందుకూరు (నెల్లూరు జిల్లా) ఒంగోలు, కొండపి, సంతనుతలపాడు (మొత్తం 5 నియోజకవర్గాలు)తో ప్రకాశం జిల్లా, కృష్ణ జిల్లా నుంచి గన్నవరం, పెనమలూరు ఔఖీ జిల్లాలో కలపడం (విజయవాడ ఈస్ట్, వెస్ట్, సెంట్రల్, తిరువురు, మ్యలవరం ? మొత్తం 7). విజయనగరం జిల్లా నుంచి ఎస్.కోటా విశాఖపట్నంలో చేర్చడం, తూర్పు గోదావరి జిల్లాలో మండపేట చేర్చడం, కాకినాడ జిల్లాలో రామచంద్రాపురం చేర్చడం. తిరుపతి జిల్లాలో రైల్వే కోడూరు చేర్చడం వంటి ప్రతిపాదన లపై చర్చించే అవకాశం ఉంది. కలెక్టర్ల ద్వారా సూచనలు సేకరణ, ప్రజా అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటారు. మార్కాపురం కొత్త జిల్లాను గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలు చేర్చి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. గుంటూరు జిల్లా నుంచి మంగళగిరి, తాడికొండ నియోజక వర్గాల్లోని 29 గ్రామాలు, పెదకూరపాడు, నందిగామ, జగ్గయ్యపేట వంటి 5 నియోజకవర్గాలతో అమరావతి జిల్లా ఏర్పాటు, రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్ నుంచి 4 మండలాలు కలిపి రంపచోడవరం జిల్లాలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలపై చర్చలు జరుగుతున్నాయి. కొన్ని జిల్లాల సరిహద్దులు మార్చే ప్రక్రియ ఉది. కమిటీ ఈ నెలలోనే సమావేశాలు నిర్వహిస్తూ, అసెంబ్లీ సమావేశాలకు ముందు నివేదిక సమర్పించనుంది. మొత్తం ప్రక్రియ 2025 డిసెంబర్ 31కి పూర్తి చేయాల్సి ఉటుది. 2026 జనవరి 1 నుంచి 2027 మార్చి 31 వరకు సెన్సస్ కారణంగా జిల్లా మార్పులు చేయలేరని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# బీమా లాభం అంతంతే..!




ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకూ ఉన్న 18 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను మినహాయిస్తూ జీఎస్టీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకోగా ఇది చారిత్రాత్మకమని కేంద్రంలోని మోదీ సర్కారు ప్రచారం చేసుకొంటున్నది. కానీ, తాజా నిర్ణయంతో బీమా పాలసీలు కొనే కోట్లాదిమందికి దక్కే ప్రయోజనం అంతంతేనని తెలుస్తున్నది. బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించినప్పటికీ పాలసీదారులకు ఆ స్థాయిలో ప్రయోజనం చేకూరబోదని పరిశ్రమ వర్గాలే చెప్తున్నాయి మరి. ఈ క్రమంలోనే బీమా బేస్ టారిఫ్ రేట్లు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తునే చర్చ జరుగుతున్నది. లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై ఇప్పటివరకూ 18 శాతం జీఎస్టీ అమల్లో ఉండేది. దీనిని ప్రస్తుతం పూర్తిగా మినహాయించారు. అంటే జీఎస్టీ సున్నా శాతానికి చేరిందన్నమాట. ఈ నెల 22వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నది. తాజా నిర్ణయంతో బీమా పాలసీలు చవగ్గా అందుబాటులోకి వస్తాయని.. మరింత మంది సామాన్యులు పాలసీలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారని.. ఇది వారిపై ఆర్థిక భారం తగ్గిస్తుందని కేంద్రంలోని పెద్దలు చెప్తున్నారు. అయితే బీమాపై జీఎస్టీని జీరోకి చేర్చినంత మాత్రాన పూర్తిగా ఈ ప్రయోజనాలు పాలసీదారులకు అందుతాయని చెప్పలేమని బీమా, ఆర్థిక రంగా నిపుణులు చెప్తున్నారు. కంపెనీలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ప్రయోజనాలు అందకపోవడమే దీనికి కారణమని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం బీమా కంపెనీలు పాలసీలను అమ్మేటప్పుడే కొనుగోలుదారుల నుంచి 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నాయి. అలాగే ఈ సంస్థలు తాము పెట్టుకున్న కార్యాలయాలకు చెల్లిస్తున్న అద్దెకు, ఏజెంట్లకు ఇస్తున్న కమీషన్లకు, మార్కెటింగ్ తదితర కార్యకలాపాలకుగాను అన్ని దశల్లో ప్రభుత్వానికి జీఎస్టీని చెల్లిస్తూపోతున్నాయి. చివరకు ఈ మొత్తాన్ని పాలసీ అమ్మకాల ద్వారా వచ్చే జీఎస్టీ ఆదాయంలో మినహాయించుకొని మిగిలిన దాన్నే సర్కారుకు చెల్లిస్తున్నాయి. ఈ సర్దుబాటు సౌకర్యమే ఐటీసీ. జీఎస్టీ ఎత్తివేతతో ఐటీసీ క్లెయిములకు ఆస్కారమే లేకుండా పోతున్నది. దీంతో తమ వ్యాపార కార్యకలాపాలకు చేసే చెల్లింపుల భారం ఇకపై కంపెనీలపైనే పడబోతున్నది. అందుకే ఈ భారాన్ని పాలసీదారులపైనే కంపెనీలు వేసే వీలుందని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. ఇదే జరిగితే పాలసీల బేస్ ప్రీమియం ధరలు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని అంటున్నారు. కాబట్టి పాలసీదారులు చెల్లించే మొత్తాలు తగ్గినా.. ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేత పూర్తి ప్రయోజనం మాత్రం అందకపోవచ్చనే పేర్కొంటున్నారు. ఉదాహరణకు.. గతంలో బేస్ ప్రీమియం నెలకు (జీఎస్టీని మినహాయించి) రూ.3,000 అనుకొంటే, ఇప్పుడు తాజా నిర్ణయంతో అది రూ.3,150 వరకూ పెరగొచ్చని అంచనా.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 314 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 95పాయింట్లకుపైగా పెరిగాయి. ఐటీ స్టాక్స్ రాణించడంతో పాటు ఈ నెల చివరలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించనుందనే అంచనాల మధ్య ర్యాలీ కొనసాగింది. సెన్సెక్స్ 81వేల పాయింట్ల ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,129.69 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,927.97 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,181.37 పాయింట్లకు పెరిగింది.

# రూ.500 రూపాయల పెట్టుబడితో సులువుగా లక్షాధికారి అవ్వచ్చు! ఎలాగంటే..?




ప్రతి ఒక్కరు వారు సంపాదించే ఆదాయంలో కొంత భాగాన్ని సురక్షితంగా ఉండే మంచి రాబడిని పొందే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని అనుకుంటారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి పోస్ట్ ఆఫీస్ నిర్వహించే అన్ని పథకాలు బాగా ప్రాచుర్యం పొందాయి. అలాగే భారీ రాబడిని కూడా బాగా ఇస్తున్నాయి కూడా. అలాంటి ఒక పథకం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఇది తక్కువ రిస్క్ పన్ను రహిత పెట్టుబడి రాబడిని కోరుకునే పెట్టుబడిదారుల్లో అత్యంత ప్రజాధరణ పొందింది. ఈ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ కింద పెట్టుబడిపై 7% కంటే ఎక్కువ వడ్డీని ఇస్తుండగా.. సాధారణ పెట్టుబడి ద్వారా కూడా భారీ నిధిని సేకరిస్తారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ కింద ప్రభుత్వం పెట్టుబడిదారులకు 7.1% వార్షిక పన్ను రహిత వడ్డీని అందిస్తుంది. కాబట్టి ఈ ప్రభుత్వ పథకం అధిక పన్ను పరిధిలో ఉన్నవారికి లాభదాయకమైన ఒప్పందంగా ఉంటుంది. ఈ స్కీంలో పెట్టుబడి 80%జ% కింద పన్ను మినహాయింపుతో క్రమశిక్షణతో కూడిన పొదుపులను ప్రోత్సహిస్తుంది. పెట్టుబడిపై అందుకున్న వడ్డీ కూడా పన్ను రహితం. మెచ్యూరిటీ పై పొందిన మొత్తం కూడా పన్ను రహితం. ఈ పథకంలో లాకిన్ వ్యవధి 15 సంవత్సరాలు భారత ప్రభుత్వమే పోస్ట్ ఆఫీస్ పిపిఎఫ్ పథకంలో పెట్టుబడిపై భద్రతకు హామి ఇస్తుంది. ఇందు కోసం కేవలం రూ. 500 రూపాయల పెట్టుబడితో ప్రారంభించవచ్చు. %ఙాఖీ% పథకంలో ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ.1,50,000 పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ప్రభుత్వ పథకం గురించి ప్రత్యేకత ఏమిటంటే.. మీరు 15 సంవత్సరాల లాకిన్ వ్యవధి తర్వాత కూడా పెట్టుబడిని కొనసాగించుకోవాలనుకుంటే దాన్ని ప్రతి ఐదు సంవత్సరాలకు పొడిగించవచ్చు. పెట్టుబడిదారులు ఈ పథకం ద్వారా 15 సంవత్సరాల మెచూరిటీలో 40 లక్షలకు పైగా నిధిని ఎలా సేకరించవచ్చు. మీరు ప్రతి ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా 1.5 లక్షలు దీనిలో పెట్టుబడి పెట్టాము అనుకుందాం. దీని ప్రకారం మీరు మీ ఆదాయం నుండి ప్రతి నెల 12,500 ఆదా చేసుకోవాలి. ఇలా 15 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా చెల్లిస్తే మీ మొత్తం డిపాజిట్ 22,50,000 అవుతుంది. దీనికి 7.1% వడ్డీ రేటు లభిస్తుంది. ఈ సమయంలో మీరు దీనిపై రూ.18,18,209 హామీతో కూడిన రాబడిని పొందుతారు. అంటే ఈ మెచూరిటీ కాలంలో మీ మొత్తం పెట్టుబడి రూ.40,68,209 అవుతుంది. మీరు మీ సౌకర్యాన్ని బట్టి పెట్టుబడి మొత్తాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. పీపీఎఫ్ పథకం కింద ఏదైనా పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతాన్ని తెరవచ్చు. ఇది పెట్టుబడిపై రుణ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. ప్రారంభ పెట్టుబడి పెట్టిన ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది మాత్రమే కాదు.. ఖాతా తెరిచిన ఐదు సంవత్సరాల తర్వాత %ఙాఖీ% ఖాతా నుండి ఉపసంహరణ సౌకర్యాన్ని కూడా పొందవచ్చు.

# కోఆపరేటివ్ రంగం పటిష్టం..!

న్యూఢిల్లీ: జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా డెయిరీ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, కోఆపరేటివ్ రంగం బలోపేతం అవుతుందని కేంద్ర సహకార శాఖ వెల్లడించింది. పాల ఉత్పత్తులు, ఆహార ప్రాసెసింగ్ ఉత్పత్తులు, వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, బయో%-%పెస్టిసైడ్లు, రవాణా వాహనాలపై పన్ను తగ్గింపుల వల్ల రైతులు, కోఆపరేటివ్ సంస్థలు, గ్రామీణ వ్యాపారాలు నేరుగా లాభపడనున్నాయి. పాల డబ్బాల (ఇనుము, స్టీల్, అల్యూమినియం) పైన కూడా పన్ను తగ్గింపుతో పాల ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. దీని వలన డెయిరీ రైతులకు ఆదాయం పెరుగుతుందని, గ్రామీణ మహిళా స్వయంసహాయక సంఘాలకు ఇది పెద్ద ఊరట అవుతుందని నిపుణులు తెలిపారు. మొత్తం మీద, ఈ పన్ను తగ్గింపులు కోట్లాది గృహాలకు చౌకైన ఆహార ఉత్పత్తులు అందించడంతోపాటు, రైతుల ఆదాయాన్ని పెంచి, గ్రామీణ వ్యాపారాలు మరింత బలోపేతం కావడానికి దోహదం చేయగలవని పేర్కొన్నారు. 'నెక్ట్స్‌జెన్ జీఎస్‌టీ సంస్కరణల'ను డెయిరీ కోఆపరేటివ్ రంగం స్వాగతించింది.

అమూల్ వంటి ప్రముఖ కోఆపరేటివ్ బ్రాండ్లు దీనిని రైతు%-%గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా అభివర్ణిం చాయి. ఆహార ప్రాసెసింగ్‌కి ఊతం: చీజ్, నమ్‌కీన్‌లు, పాస్తా, జామ్, జెల్లీ, ఫ్రూట్ జ్యూస్ డ్రింక్స్, భుజియా వంటి ఉత్పత్తులపై జీఎస్‌టీ 5 శాతానికి పరిమితం కానుంది. చాక్లెట్స్, కార్న్‌ఫ్లేక్స్, ఐస్‌క్రీమ్, బిస్కెట్లు, కాఫీ వంటి ఉత్పత్తులపై పన్ను 18% నుంచి 5%కు తగ్గించడం వల్ల ప్రజలపై భారం తగ్గనుంది. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగి, ఆహార ప్రాసెసింగ్ రంగం పుంజుకునే అవకాశం ఉంది.

# చేతులు మారిన కంపెనీలు.. వందల కోట్ల డీల్స్



మెడికల్ పరికరాల తయారీ కంపెనీ పాలీ మెడిక్యూర్ ఇటాలియన్ కంపెనీ సిటీఫ్ గ్రూప్‌ను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇందుకు తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. 3.1 కోట్ల యూరోల(రూ. 324 కోట్లు) ఎంటర్‌ప్రైజ్ విలువలో సిటీఫ్‌లో 100 శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు తెలియజేసింది. తద్వారా సిటీఫ్ ఎస్ఆర్ఎల్‌సహా.. యూఎస్ఏ, మెక్సికోలలోని అనుబంధ సంస్థలను సైతం చేజిక్కించుకోనున్నట్లు పేర్కొంది. వెరసి మెడిస్ట్రీమ్ ఎస్ఏ(గ్రూప్)లో 100 శాతం వాటాను కొనుగోలు చేయనున్నట్లు వివరించింది. సిటీఫ్ ప్రధానంగా ఆర్థోపెడిక్ సంబంధిత పరికరాల తయారీలో ప్రత్యేకతను కలిగి ఉన్నట్లు వెల్లడించింది. 25 దేశాలలో ప్రొడక్టులను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేసింది. దీంతో ఆర్థోపెడిక్ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించేందుకు వీలు చిక్కనున్నట్లు తెలియజేసింది. హోమ్ అప్లయెన్సెస్ తయారీ దిగ్గజం బజాజ్ ఎలక్ట్రికల్స్.. భారత్ సహా పొరుగు దేశాలలో మర్ఫీ రిచర్డ్స్ బ్రాండ్ మేథో సంపత్తి(ఐపీ) హక్కులను సొంతం చేసుకోనుంది. ఐర్లాండ్ కంపెనీ గ్లెన్ డింప్లెక్స్ గ్రూప్ సంస్థ గ్లెన్ ఎలక్ట్రిక్ నుంచి ఐపీ హక్కులను కొనుగోలు చేయనున్నట్లు బజాజ్ ఎలక్ట్రికల్స్ తాజాగా పేర్కొంది. ఇందుకు రూ. 146 కోట్లు వెచ్చించేందుకు కంపెనీ బోర్డు అనుమతించినట్లు వెల్లడించింది. దీంతో భారత్‌తోపాటు.. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులలో మర్ఫీ రిచర్డ్స్ బ్రాండ్ హక్కులను పొందనున్నట్లు తెలియజేసింది. కాగా.. ఇంతక్రితం 2022 మార్చిలో మర్ఫీ రిచర్డ్స్‌తో ట్రేడ్‌మార్క్ ఒప్పందాన్ని మరో 15ఏళ్లకు పొడిగించింది. 2022 జూలై1 నుంచి అమల్లోకి వచ్చేలా ఒప్పందం కుదిరింది.

# పోస్టాఫీస్‌లో బంఫర్ స్కీమ్.. 12,500తో రూ.40 లక్షలు..




సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకునే వారికి, బిడ్డ పెళ్లి చేయాలనుకునే వారికి, కొడుకు ఉన్నత చదువు కోసం డబ్బులు ఆదా చేయాలని చూసే వారికి గుడ్ న్యూస్. ఇక్కడ గుడ్ న్యూస్ అని ఎందుకు అంటున్నాను అంటే కచ్చితంగా ఈ పొదుపు మీ దీర్ఘకాలిక అవసరాలను తీర్చగలదనే భరోసాను ఇవ్వగలదు. ఇందులో పొదుపు చేస్తే మీ డబ్బులకు 100గ్యారంటీ ఉంటుంది. ఎందుకంటే దీనికి కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఉంది. ఇక్కడ మరోక విశేషం ఏమిటంటే ఈ మొత్తానికి పన్ను మినహాయింపు ఉంటుంది. ఇంతకీ ఈ పథకం ఏంటి, ప్రతి నెల ఎంత పొదుపు చేయాలని అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. రిస్క్ లేకుండా పెట్టుబడి పెట్టాలనుకునే వారికి, పన్ను ప్రయోజనాలు కోరుకునే వారికి, దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నవారికి పోస్ట్ ఆఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ దీ బెస్ట్. పీపీఎఫ్ అనేది కేంద్రం సపోర్ట్‌తో నడిచే ఒక పొదుపు పథకం. మీకు తెలుసా ఈ పథకం ప్రస్తుతం 7.9 వార్షిక వడ్డీని అందిస్తుంది. ప్రతి నెలా రూ.12,500 పీపీఎఫ్ ఖాతాలో పెట్టుబడి పెడితే.. ఏడాదికి మొత్తం రూ.1.5 లక్షలు జమ అవుతాయి. ఈ పథకం మెచ్యూరిటీ వ్యవధి 15 ఏళ్లు. మీరు ఈ 15 ఏళ్ల పాటు క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయంలో మీకు దాదాపు రూ.43.60 లక్షలు చేతికి వస్తాయి. ఇందులో రూ.21 లక్షల పైగా వడ్డీ రూపంలోనే వస్తుంది. చిన్న మొత్తాలతో దీర్ఘకాలికంగా ఎక్కువ డబ్బు రావాలనుకునే వారికి పీపీఎఫ్ ఒక అద్భుతమైన ఆప్షన్. డిజిటల్ యుగం కాబట్టి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లేదా డాక్ పే యాప్ ద్వారా పోస్ట్ ఆఫీసులో పీపీఎఫ్ ఖాతాను ఫోన్‌లో తెరుచుకోవచ్చు. ఇదంతా ఎందుకంటే దగ్గరలోని పోస్ట్ ఆఫీసులో పీపీఎఫ్‌ఖాతాను తెరవాలి. తర్వాత ప్రతి నెల మీ బ్యాంక్ ఖాతా నుంచి పీపీఎఫ్ ఖాతాకు రూ.12,500 ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలి. మెచ్యూరిటీ సమయంలో మీరు పన్నులు ఆదా చేసుకోవడమే కాకుండా మీ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకోవచ్చు. కేంద్రం హామీ ఇస్తుంది కాబట్టి పీపీఎఫ్‌లో డిపాజిట్ చేసే మొత్తం, వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పూర్తిగా పన్ను రహితం. ఇది ఆదాయపు పన్ను సెక్షన్ 80 జ కింద వర్తిస్తుంది. ఈ పథకం బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తుంది. ఇక్కడ మరో వెసులుబాటు ఉంది.. ఒకేసారి లేదా నెలవారీ 12 వాయిదాలలో డబ్బును జమ చేయవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో ఖాతా తెరిచిన 3, 6 ఏళ్ల మధ్య మీ డిపాజిట్‌పై తక్కువ వడ్డీకి రుణం తీసుకోవచ్చు.

# అధిక వడ్డీ ఇచ్చే టాప్ స్కీమ్స్ ఇవే..!




మీరు బ్యాంకులో పెట్టే డబ్బుల కంటే పోస్ట్ ఆఫీస్ స్కీమ్స్ లో ఇంకా అధిక వడ్డీ మీకు వస్తుంది. అవునండి.. నిజమే ప్రభుత్వ బ్యాంకుల దెగ్గర కంటే.. పోస్టు ఆఫీస్ లో మీకు అధిక వడ్డీ లభిస్తుంది. మరి ఆ పోస్టు ఆఫీస్ స్కీమ్స్ ఏంటో ఒకసారి చూసేద్దామా.. ఇందులో మొదటిది టైం డిపాజిట్ స్కీమ్. ఇది మీరు ఎన్ని సంవత్సరాలు ఇన్వెస్ట్మెంట్ చేస్తున్నారనేదాన్నిబట్టి 6.9% నుంచి 7.5%వరకు మీకు ఇందులో వడ్డీ వస్తుంది. ఇందులో ఎవరైనా ఇన్వెస్ట్మెంట్ చేయొచ్చు. మినిమం రూ.1000 రూపాయల ఇన్వెస్ట్మెంట్ చేసినా వడ్డీ సంవత్సరం సంవత్సరం పడుతుంది. ఐదు సంవత్సరాల వరకు ఇన్వెస్ట్మెంట్ చేసే వాళ్ళకి టాక్స్ బెనిఫిట్ సెక్షన్ 80C లో దొరుకుతుంది. పోస్ట్ ఆఫీస్ నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ లో మీరు డబ్బులు పెడితే ఐదు సంవత్సరాల కానీ మీ డబ్బులు లాక్ ఇన్ లో ఉంటుంది. మీరు తీయలేరు. కానీ వడ్డీ దీనికంటే కొంత ఎక్కువగా 7.7% వస్తుంది. ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ నెల నెల మీ బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు ఈ స్కీమ్ ద్వారా పడుతుంది. మినిమం రూ.1000 రూపాయల ఇన్వెస్ట్మెంట్ గా.. మాక్సిమం సింగిల్ గా అయితే 9 లక్షలు, జాయింట్ గా ఇద్దరు కలిసి అయితే 15 లక్షల వరకు పెట్టొచ్చు. ఆ డబ్బులకు సంబంధించిన వడ్డీ నెల నెల మీ బ్యాంక్ అకౌంట్ లో పడుతుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్ ఇందులో వయసైన వాళ్ళు మినిమం 1000 రూపాయల నుంచి మాక్సిమం 30 లక్షల వరకు ఇన్వెస్ట్మెంట్ చేయొచ్చు. ఇందులో 8.2% వడ్డీ లభిస్తుంది. అది ప్రతి మూడు నెలలకి బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. రిటైర్ అయిన వాళ్ళకి రెగ్యులర్ ఇన్కమ్ కోసం బెస్ట్ స్కీమ్. ఇక సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాల లోపు మీకు ఆడపిల్లలు ఉంటే ఇది ఖచ్చితంగా వేయాల్సిన స్కీమ్ మినిమం రూ.250 నుంచి మాక్సిమం రూ.1,50,000 వరకు సంవత్సరానికి మనం ఇన్వెస్ట్మెంట్స్ చేస్తే దానిపైన మనకి 8.2% రిటర్న్ లెక్కన వడ్డీ క్యాలిక్యులేట్ అయి లక్షల్లోమీ అమ్మాయి పెద్దయ్యే నాటికి అది ఉపయోగపడుతుంది. ఈ స్కీమ్ ద్వారా వస్తున్న మొత్తం డబ్బులు టాక్స్ ఫ్రీ అండ్ అన్ని స్కీమ్స్ కి కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భరోసా ఉంటుంది.

# ఆపిల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. నేడే ఫోన్స్ 17 సిరీస్ లాంచ్..!




ఆపిల్ ఐఫోన్స్ ప్రియులకు గుడ్‌న్యూస్. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆపిల్ ఈవెంట్ నేడు జరుగబోతున్నది. కాలిఫోర్నియాలోని స్టీవ్ జాబ్స్ థియేటర్‌లో నేడు 'అవ్ డ్రాపింగ్' పేరుతో ఈవెంట్‌ను నిర్వహించబోతున్నది. స్థానిక కాలమానం ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగనుండగా.. భారత కాలమానం ప్రకారం రాత్రి 10.30 గంటలకు జరుగనున్నది. ఈ ఈవెంట్‌ను ఆపిల్ వెబ్‌సైట్, యూట్యూబ్ ఛానల్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. ఈ ఈవెంట్‌లో ఐఫోన్ యూజర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించబోతున్నది. అయితే, ఈ సారి డిజైన్‌లో భారీ మార్పులు ఉండనున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్నది. ఈవెంట్ ఆపిల్ ఐఫోన్ నాలుగు కొత్త మోడల్స్‌ను లాంచ్ చేయనున్నది. ఇందులో ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17ప్రో మ్యాక్స్ ఉన్నాయి. ఇందులో ఐఫోన్ 17 ఎయిర్ ప్రత్యేకంగా నిలువనున్నది. 5.5 మిల్లీమీటర్ల మందంతో ఐఫోన్స్‌లో ఇదే అత్యంత సన్నపాటి ఫోన్‌గా నిలువనున్నది. 6.6 అంగుళాల డిస్‌ప్లే, ప్రో మోషన్ టెక్నాలజీ, శక్తివంతమైన ఏ19 ప్రాసెసర్‌తో పాటు ఆపిల్ సొంతంగా తయారుచేసిన వై-ఫై చిప్‌పై పని చేయనున్నది. అయితే, ఇందులో ఫిజికల్ సిమ్ స్లాట్ మాత్రం ఉండదు. కేవలం ఈ-సిమ్ మాత్రమే పని చేయనుందని టాక్. ఈ ఫోన్ ధర సుమారు 900 డాలర్లుగా ఉండవచ్చని పలు నివేదికలు తెలిపాయి. ఇక ఐఫోన్ 17 బేస్ మోడల్‌లో సరికొత్తగా 120 ఎట ప్రో మోషన్ టెక్నాలజీతో ఏ19 ప్రాసెసర్‌తో పాటు 48మెగా పిక్సల్ మెయిన్ కెమెరాతో వస్తుంది. ఈ మోడల్ కనీస ధర 800 డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో రూ.70వేలకుపైగా ఉండొచ్చని సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ సారి ప్రో మోడల్స్‌ను పూర్తిగా మార్చేసినట్లు సమాచారం. రియర్‌లో సెటప్‌ను అడ్డంగా మార్చేసట్టుగా తెలుస్తున్నది. టైటానియం బాడీకి బదులుగా అల్యూమినియం బాడీతో రానున్నట్లు సమాచారం. ఐ19 ప్రో ప్రాసెసర్, 48 వీ టెలిఫొటో లెన్స్‌తో పాటు ఫ్రంట్, రియర్‌లో ఒకేసారి వీడియో రికార్డ్ చేసే వీలు కూడా కల్పించనున్నట్లు తెలుస్తున్నది. ప్రో మోడల్‌లో 6.3 అంగుళాలు, ప్రో మ్యాక్స్6.9 అంగుళాల డిస్‌ప్లేతో రానున్నది. ఆయా మోడల్స్ ధరలు వెయ్యి డాలర్లకుపైగా ఉండనున్నట్లు తెలుస్తున్నది. అలాగే, ఐఫోన్ 17 సిరీస్‌తో పాటు ఆపిల్ ఎయిర్‌పాడ్ ప్రో3, ఆపిల్ వాచ్ అల్ట్రా 3 సిరీస్‌తో పాటు ఆపిల్ వాచ్ ఎస్ఈ మోడల్‌ను ఆవిష్కరించనున్నది.

# 10 ఏళ్లలో భారీగా పెరిగిన రాష్ట్రాల అప్పులు..




భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ. ఇటీవల, జపాన్‌ను అధిగమించి ప్రపంచవ్యాప్తంగా నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. రాబోయే 2.5 నుంచి 3 సంవత్సరాలలో జర్మనీని అధిగమించే అవకాశం ఉందని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం ఇటీవల అంచనా వేశారు. కానీ.. అప్పులు కుప్పలు సైతం అంతే వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశంలోని 28 రాష్ట్రాల ఉమ్మడి అప్పు గత దశాబ్దంలో మూడు రెట్లు పెరిగిందని తాజాగా కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2013%-%14లో ?17.57 లక్షల కోట్ల నుంచి 2022%-%23 నాటికి ?59.60 లక్షల కోట్లకు పెరిగిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్తాజా నివేదిక తెలిపింది.

# జగన్‌తో విభేదిస్తున్న ఆ ఆరుగురు!



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీకి గుడ్ బై చెబుతారా?తమంతట తాము బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారా? లేకుంటే అధికార పార్టీ ప్రలోభ పెడుతోందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లా అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం తాజాగా ఒక ప్రకటన చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్ళిపోయే అవకాశం లేదని తేల్చి చెప్పారు. చివరి వరకు తమ కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతుం దని.. జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులమని చెప్పుకునే ప్రయత్నం చేశారు. అయితే ఉన్నపలంగా వైసీపీ ఎమ్మెల్యే ఇప్పుడు పార్టీ మారడం లేదని చెప్పడం మాత్రం హాట్ టాపిక్ అవుతోంది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు టిడిపిలో చేరడం కూ డా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏడాది పాటు ఎదురుచూసిన వారు ఇప్పుడు చేరుతుండడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో బిజెపిలోకి ఒక ఎమ్మెల్సీ వెళ్లడం కూడా చర్చకు దారితీస్తోంది. వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ చుట్టూ ఏదో జరుగుతోందన్న అనుమానం బలపడు తోంది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో ఐదుగురు పార్టీలో సీనియర్లు. ఆపై జగన్మోహన్ రెడ్డి సొంత సామాజిక వర్గానికి చెందినవారు. మిగతా వారు మాత్రం కొత్తవారే. కూటమి ప్రభంజనాన్ని సైతం తట్టుకొని ని లబడ్డారు. అయితే వారు అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని ఎక్కువ మందికి ఆలోచన ఉంటుంది. ఎందుకంటే ఎమ్మెల్యేగా గెలిచి సభలో అడుగు పెట్టడం అనేది ప్రతి ఒక్కరి కల. కానీ జగన్మోహన్ రెడ్డి రాజ కీయ కోణంలో ఆలోచించి సభకు గైర్హాజరవుతున్నారు. అయితే వైసీపీకి తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. అందులో ఎక్కువ మంది జగన్ నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. దీంతో వారంతా అసంతృప్తిగా ఉ న్నట్లు ప్రచారం నడుస్తోంది.ఏపీలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 18న ప్రారంభం అయ్యాయి. అదే రోజు జగన్ పార్టీ ఎమ్మెల్యేలు తో సమావేశం అయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని తేల్చి చెప్పారు. సభకు హాజరైన మాట్లాడే అవకాశం ఇవ్వనందున.. మనం సభకు వెళ్లడం వృథా ప్రయాస అని చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఒకరిద్దరు ఎమ్మెల్యేలు బాహటంగానే వ్యాఖ్యా నాలు చేసినట్లు ప్రచారం సాగుతోంది. సభకు వెళితే బాగుంటుందన్న అభిప్రాయం వినిపించింది. అయితే సీనియర్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి సారథ్యంలో మీరు సభకు వెళ్ళొచ్చని జగన్ ఎమ్మెల్యేలతో అన్నట్లు కూడా టాక్ నడిచింది. కానీ అందుకు పెద్దిరెడ్డి విముఖత చూపడంతో అక్కడితో ఆ చర్చ ఆగిపోయింది. జగన్ తిరిగి బెంగళూరు వెళ్ళిపోయారు.ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల అంశంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పాడేరు వైద్య కళాశాల విషయంలో కూడా ఉమ్మడి విశాఖ జిల్లా నేతలు ఆందోళన చేపట్టారు. అయితే పక్కనే ఉన్న అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం మాత్రం హాజరు కాలేదు. ఆపై సీఎం చంద్రబాబు సమక్షంలో వైసీపీ ఎమ్మెల్సీలు టిడిపిలో చేరారు. దీంతో రాజకీయంగా కూటమి సరికొత్త ఆలోచనతో ఐదు, ఆరుగురు ఎమ్మెల్యేలు సభకు హాజరైతే ఇబ్బందుల్లో పెట్టవచ్చన్న ఆలోచనలో కూటమి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రముఖంగా అరకుఎమ్మెల్యే మత్స్య లింగం పేరువినిపిస్తోంది. ఆయనతో పాటు ఓ ఐదుగురిని సభకు రప్పించి.. ప్రజాక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని పలుచన చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

# క్రాస్ క్లోవర్ లీఫ్ కోసం 127 ఎకరాలు!

విజయవాడ,తెలంగాణ దిశ:ఆంధ్రప్రదేశ్‌లో బందరు పోర్టు శరవేగంగా రూపుదిద్దు కుంటోంది! దీనికి అనుసంధానంగా ఉ న్న జాతీయ రహదారులను విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా నేషనల్ హైవే 65, నేషనల్ హైవేలను కలుపుతూ ఒక ప్రత్యేక కూడలిని నిర్మించనున్నారు. దీనివల్ల పోర్టుకు సరుకులు చేరవేయడం సులభమ వుతుంది అంటున్నారు. అంతేకాదు, తెలంగాణ నుంచి కూడా రవాణా మరింత సులువు కానుంది. ఈ ప్రాజెక్టుతో ప్రాంతీయ అభివృద్ధికి బాటలు పడనున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో హైవే విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే బందరు పోర్టు త్వరలో అందుబాటులో కి రానుండటంతో.. ఆ హైవేను ఆరు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించారు. అలాగే బందరు పోర్టుకు వెళ్లే రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. నేషనల్ హైవే-65, నేషనల్ హైవే-216 లను పోర్టుకు అనుసంధానం చేస్తారు. దీని కోసం 127 ఎకరాల భూమిని సేకరించనున్నారు.. భూసేకరణపై చర్చించేందుకు జిల్లా మోర్త్ అధికారులు ఢిల్లీ వెళ్లారు.మచిలీపట్నం దగ్గర నేషనల్ హైవే 65, నేషనల్ హైవే- 216 రోడ్లు కలిసే చోట ఒక కూడలిని నిర్మించ నున్నారు. దీని వల్ల పోర్టుకు వెళ్ళే వాహనాలకు ట్రాఫిక్ సమస్య ఉండదు. వచ్చే ఏడాది అక్టోబరు నాటికి పోర్టు నిర్మాణం పూర్తవుతుంది.

ఈ కూడలి (క్రాస్ క్లోవర్ లీఫ్) త్వరగా పూర్తయితే అభివృద్ధికి మరింత ఉపయోగపడుతుంది. మచిలీపట్నం బైపాస్ వంతెన దగ్గర ఈ కూడ లిని నాలుగు రింగులతో నిర్మిస్తారు. దీని వల్ల పో ర్టుకు వచ్చే వాహనా లు నేరుగా వెళ్ళిపోవచ్చు. ఇతర వాహనాలతో కలిసే అవకాశం ఉండదు. దీని వలన ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. పోర్టు పూర్తయితే ఓడల రాకపోకలు పెరుగుతాయి.. ఈ సమ యంలో కూడలి అందుబాటులో కి వస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు.ఈ కూడలి (జంక్షన్) నిర్మాణం కోసం మూడు గ్రామాల పరిధిలో భూమిని సేకరించనున్నారు.

మొత్తం 127 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఎస్ఎన్‌గొల్లపాలెంలో 94 ఎకరాలు, అరిసేపల్లిలో 27 ఎకరాలు, మాచవరంలో 5 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఈ మేరకు సర్వే నంబర్లను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. వాటిని మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ (మోర్త్)కు పంపించారు. భూసేక రణ కోసం 3ఏ నోటిఫికేషన్‌ను మరో 15 రోజుల్లో ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.నేషనల్ హైవే 216 ను విస్తరిస్తే తెలంగాణకు బందరు పోర్టుతో సంబంధం ఏర్పడుతుంది.దీనివల్ల భద్రాచలం, ఖమ్మం నుండి గ్రానైట్ రాయిని పోర్టుకుఈజీగా పంపవచ్చు.అమరావతి రాఖీఖీ దగ్గర నుంచేఈ రహదారి వెళ్తుందికాబట్టి రాజధానికి వెళ్లడంసులువు అవుతు ంది. ట్రాఫిక్ సమస్యలు కూడా ఉండవు. నూజివీడు మామిడి పండ్లు, మల్లవల్లిపరిశ్రమల ఉత్పత్తులను తేలికగా రవాణా చేయవచ్చు. ఇది తీర ప్రాంత రహదారి. దీనివల్ల ఆక్వా ఉత్పత్తులను పోర్టుకు ఎగుమతి, దిగుమతి చేయడానికి అవకాశం ఉంటుంది. మొత్తం మీద బందరు పోర్ట్ నిర్మాణంతో హైవే విస్తరణతో పాటుగా అమరావతికి, హైదరాబా ద్‌కు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది అంటున్నారు.

# బోరుపట్ల నీటి శుద్ధి కేంద్రానికి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది

## -మరమ్మత్తులు చేసేంత వరకు ప్రత్యామ్నాయ వనరులు చూసుకోవాలి - మిషన్ భగీరథ డిఈ ప్రవీణ్

**నర్సాపూర్,,తెలంగాణ దిశ :** చక్రియాల్ నుంచి బోర్పట్ల నీటి శుద్ధి కేంద్రానికి నీటి సరఫరా నిలిచిపోయిందని, మిషన్ భగీరథ డిఈ ప్రవీణ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చెక్రియాల్ నుంచి ఉన్న పైపులైన్‌లో ఏమైనా లీకేజ్ ఉందా అని పరిశీలించడం జరిగిందన్నారు. పైపులైన్ వెండికోల్ గ్రామ మంజీరా నది ప్రవాహంలో ఉన్నందున ఎక్కడ లీకేజ్ అయిందో అని పరిశీలించలేకపోతున్నామని అన్నారు. దీంతో నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు,పటాన్ చెరువు నియోజకవర్గంలోని గుమ్మడిదల, జిన్నారం మండలాల్లోని అన్ని గ్రామాలకు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందన్నారు. మంజీరా వరద ప్రవాహం తగ్గుముఖం పట్టాక లీకేజీని గుర్తించి సమస్యను పరిష్కరిస్తామని, అప్పటి వరకు ప్రత్యామ్నాయ నీటి వనరులు చూసుకోవాలని ఆయన ఆయా గ్రామాల కార్యదర్శులకు,ప్రజలకు సూచించారు.



# వీసా నిబంధనలు మరింత కఠినతరం...

వాషింగ్టన్,: హెచ్-1బీ వీసా ఫీజును 1 లక్ష డాలర్లకు(రూ. 88 లక్షలు) పెంచిన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ లో మార్పులు తీసుకురానున్నట్లు ప్రకటించింది. అభ్యర్థుల ఎంపిక కోసం ప్రస్తుతం నిర్వహిస్తున్న లాటరీ విధానంలో మార్పులు తీసుకురా నున్నట్లు వెల్లడించింది. ఎక్కువ నైపుణ్యం ఉన్న వారికి, అధిక వేతనాన్ని పొందేవారికి ఎంపిక ప్రక్రియలో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. హెచ్-1బీ ఎంపిక కోసం ప్రస్తుతం నిర్వహిస్తున్న లాటరీ విధానాన్ని పక్కనపెట్టి అధిక నైపుణ్యం గల దరఖాస్తుదారులను వీసాలకు ఎంపిక చేయాలని హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డిహెచ్ఎస్) భావిస్తోంది. అధిక నైపుణ్యం, ఎక్కువ జీతం ఉన్న విదేశీ కార్మికులకే హెచ్-1బీ వీసాలు జారీచేయాలని డీహెచ్ఎస్ ఆలోచిస్తోం ది. నైపుణ్యానికి తగ్గట్టుగా వేతనం అన్నతరహాలో వేజ్ లెవల్ 1 నుంచి వేజ్ లెవల్ 4వరకు నాలుగు విభాగాలుగా విడగొట్టి ప్రాధాన్యతా క్రమంలో వీసాలు జారీచేయాలన్నది ప్రభుత్వ ప్రతిపాదన. ఉదాహరణకు వేజ్ లెవల్4లో ఉన్న అభ్యర్థి పేరు నాలుగు విభాగాలలోనూ ఉంటుంది. అదే వేజ్ లెవల్1లో ఉన్న అభ్యర్థి పేరు ఒకటే విభాగంలో ఉంటుంది.

ఆ రెండు వీసాలపై కంపెనీల దృష్టి:

ట్రంప్ ప్రభుత్వం కొత్తగా పెంచిన హెచ్-1బీ వీసాల ఫీజు కారణంగా ప్రత్యామ్నాయ మార్గాలపై టెక్ కంపెనీలు దృష్టిసారించాయి. హెచ్-1బీతో పోలిస్తే మరింత తక్కువ ధరకు అందుబాటులో ఉన్న ఎల్1(అంతర్ కంపెనీ బదిలీలు), ఓ1(అసాధారణ నైపుణ్యాలు) వీసా క్యాటగిరీలకు ఇక డిమాండు పెరిగే అవకాశం ఉందని అవి అంచనా వేస్తున్నాయి.ఓ1,ఎల్1 క్యాటగిరీలకు అత్యంత కఠినమైనఅర్హతా నిబంధ నలు ఉండడమేగాక ఇవి హెచ్-1బీ వీసాలను పూర్తిగా భర్తీచేయలేవు. అయితే కంపెనీలు మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను మార్చికొత్త ఉద్యోగ నియామ కాలలో ఈమార్గాలను ఎంచుకునే అవ కాశం అధికంగా ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**ఓ1 వీసాలకు లాటరీ పద్ధతి లేదు..:** ఉదాహరణకు, ఓ1 క్యాటగిరీనే తీసుకుంటే ఏడాదికి సగటున 12,000 డాలర్ల(రూ. 10.64 లక్షలు) ఫీజు ఉండగా హెచ్-1బీ వీసా ఫీజులో ఇది ఎనిమిదవ వంతు మాత్రమే. హెచ్-1బీ వీసాలను గరిష్ఠంగా 85,000 మాత్రమే కేటాయిస్తుండగా తిరస్కరణ రేటు 73 శాతం ఉంది. అంతేగాక ఓ1 వీసాలకు లాటరీ పద్ధతి లేదు. కేవలం నైపుణ్యం ఆధారంగానే జారీచేస్తారు. దీనివల్ల యాజమాన్యాలకు డబ్బు ఆదా కావడమేగాక తాము నిపుణులమని రుజువు చేసుకున్న వారికి మాత్రమే అవి దరఖాస్తులు దాఖలు చేయగల వు. అంతేగాక హెచ్-1బీ మాదిరిగా కాకుండా వీసా గడువును 6 సంవత్సరాలకు మించి పొడిగించుకునే అవకాశం దీంట్లో ఉంటుంది. ఓ1 వీసాలు కంపెనీల విశ్వసనీయత ను పెంపొందించడమే గాకుండా ఈబీ-1ఏ గ్రీన్‌కార్డుకు మెట్టుగా ఉపయోగపడుతుందని అమెరికాకు చెందిన ఇమిగ్రేషన్ కన్సల్టెన్సీ జినీ గ్రీన్ కార్డు వ్యవస్థాపకుడు సాహిల్ న్యాతి తెలిపారు. ఎల్1ఫీజు హెచ్1బీలో పదో వంతు మాత్రమే..: ఎల్1 విషయానికి వస్తే ఇది పూర్తిగా యాజమాన్యం పరిధిలో ఉండే క్యాటగిరీ. దీని ఫీజు ఏడాదికి 7,000 డాలర్లు (రూ.6.21 లక్షలు) ఉ ంటుంది. ఇది హెచ్-1బీ ఫీజులో కేవలం 10వ వంతు మాత్రమే. 2024ఆర్థిక సంవత్సరంలో అమెరికా ఆమోదించిన అన్నిఎల్1 దరఖా స్తులలో 26 శాతం (71,799) భారతీయులవే కావడం విశేషం. అదే ఆర్థిక సంవత్సరంలో ఓ1 క్యాటగిరీ కింద మొత్తం19,457 వీసాలు జారీ కాగా భారతీయులు 8 శాతం మంది ఉన్నారు. ఏదేమైనప్పటికీ ఈ రెండు క్యాటగిరీలు హెచ్-1బీకి ప్రత్యక్షంగా ప్రత్యామ్నాయం కాబోవని సింఘానియా అండ్ కో మేనేజింగ్ పార్ట్‌నర్ రోహిత్ జైన్ తెలిపారు. ఎల్1 వీసాకు అర్హత సాధించాలంటే ఓ కంపెనీకి చెందిన అంతర్జాతీయ శాఖలో కనీసం మూడేళ్లు పనిచేసి ఉండాల్సి ఉంటుంది. ఓ1కి తమకు అసాధారణ ప్రతిభ ఉన్నట్లు అభ్యర్థి నిరూపించుకోవలసి ఉంటుంది. ఈ పరిమితులు ఉన్నప్పటికీ పెరిగిన హెచ్-1బీ ఫీజు కారణంగా పడే ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకుంటే కంపెనీలు ఈ రెండు ప్రత్యామ్నా యాలపైనే దృష్టి సారించాల్సి ఉంటుందని జైన్ చెప్పారు.




# కల్లెడలో యూరియా కష్టాలు!

**వరంగల్,తెలంగాణ దిశ :**యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్న రైతులను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందనని ఆవేదన వ్యక్తం చేశారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. నెలలు గడుస్తున్న రైతుల యూరియా కష్టాలు తీరడం లేదని.. అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తో రైతులు రాష్ట్రంలో వ్యవసాయం చేసే పరిస్థితి లేదని ఎర్రబెల్లి అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ సొసైటీ వద్ద ఉ దయం నాలుగు గం టల నుంచి యూరియా బస్తాల కోసం వేచి ఉ న్న రైతులతో ఎర్రబెల్లి మాట్లాడారు. వారి వద్దకు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన కాంగ్రెస్ అంటేనే కష్టాలకు కేరాఫ్ అంటూ ఘాటు విమర్శలు గుప్పించా రు.పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రైతులు రాజులుగా బతికారని సాగు నీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పంటసాయం, నిరంతరాయ విద్యుత్తు అందించామని ఎర్రబెల్లి గుర్తు చేశారు.

# నిండా ముంచిన నకిలీ విత్తనాలు

వరంగల్: నకిలీ మొక్కజొన్న విత్తనాలు తమను నిండా ముంచాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫెర్టిలైజర్ షాపు యజమాని మాయమా టలు విని విత్తనాలు కొన్న తమకు తీరని అన్యాయం జరిగిందని బాధిత రైతులు కన్నీటి పర్యంతమైన విషాదఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో చోటుచేసుకుంది.

గ్రామానికి చెందిన రైతులు మౌర్య పవన్ సింగ్ 3 ఎక రాలు, బానోతు యాకుబ్ 2 ఎకరాల, జిల్లా మల్లంపల్లి గ్రామంలో తెలిసినవారు ఉ ండటంతో అక్కడి ప్రైవేటు దుకాణాల్లో డికాల్బ్ డీకేసీ 9178 రకం మొక్కజొన్న విత్త నాల పాకెట్స్ 1850 చొప్పున 14 సంచులు కొనుగోలు చేశారు.ఏడెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటలో కంకులు రావడం లేదని, ఖాళీ బెండ్లు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం న్నారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయా మని,పరిహారం అందించి ఆదుకోవాలని సదరు రైతులు ప్రభుత్వాన్ని కోరు తున్నారు. నకిలీ విత్తనాలకు పెట్టిన పెట్టుబడితో తీవ్రంగా నష్టపో యామని రైతులు తమ గోడును వెలబోసుకున్నారు.





# కంటి తుడుపేనా!

ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసినఅనంతరం వస్తు సేవల పన్ను విధానం (గూడ్స్ సర్వీస్ ట్యాక్స్-జిఎస్‌టి)లో కేంద్ర ప్రభుత్వం అట్టహా సంగా తీసుకువచ్చిన మార్పుల తీరు వాత పెట్టినవాడే వెన్న పూసినట్టు గా ఉంది. ఈచర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్నప్పటికీ వాటిఫలితాలు సా మాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. ఎన్‌డిఎ కూటమి లో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసన సభలో జిఎస్‌టి 2.0వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమో డీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడామాట్లా డకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర త గ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించలేదు. బహుళ, పరోక్ష పన్నుల విధానం స్థానంలో ఏకీకృత పన్ను అని చెబుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపైరుద్దింది నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ మే కావడం గమనార్హం! కొన్ని దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధా నాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీంగా తగ్గింది. జిఎ స్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు రేగింది. ప్ర తిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదేసమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. పోనీ,ఈ పేరుతోనైనా జిఎస్‌టి ప్రయోజనాలను పూర్తిగా పేదలకు అందిస్తున్నారా అంటే అదీ లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. అప్పుడే పుట్టిన శిశువు నుండి,తుది శ్వాస విడిచిన వారి వరకు ఏవరినీ వదలని స్థితి! ఇప్పుడు తాజా సంస్కరణల కారణంగా జరిగే తగ్గింపు విలువ గరిష్టంగా 2.25లక్షల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా! అంటే సామాన్యుడి నుండి పిండినదెంత?ఇప్పుడు తగ్గిస్తున్నదెంత?ఇడ్లీ, దోశల ను పట్టించుకోని కేంద్ర పాలకులు చపాతీ, పరోటాలపై మాత్రం జిఎస్‌టి ని తగ్గించారు. దీని వెనుక బీహార్ ఎన్నికల ప్రయోజనాలు ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జమోటా, స్విగ్గీవంటి ఫుడ్ డెలివరీ సంస్థల సేవలను 18శాతం పన్నుల శ్లాబులో చేర్చారు. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉ ంచినట్లు చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉ త్పత్తుల ధరలను కొద్దిరోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం లేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాల న్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. జిఎస్‌టి తగ్గక ముందు ఉన్న ధర, తగ్గిన తరువాత ఉన్న ధరల వివరాలను నిర్దిష్టంగా వెల్లడించాలి. అలాగే జిఎస్‌టి తగ్గింపు ఒక్కటేచాలదు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి అవసరమైన ఇతర చర్యలు నిజ వేతనాల పెంపు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపది కన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్ఎంఇల కు ఊతం లభిస్తుంది. స్వావలంబన దిశలో అడుగులు పడతాయి.

# సినిమా..

## బ్లాక్ అండ్ వైట్ లుక్స్‌లో సామ్ మెస్మరైజ్



సమంత రూత్ ప్రభు ప్రతి సారి తన స్టైల్‌తో సోషల్ మీడియాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు కూడా అదే రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి. బ్లాక్ అండ్ వైట్ గౌన్‌లో కూల్ లుక్‌తో కనిపించిన సమంత, సింపుల్‌గా ఉన్నా స్టైలిష్‌గా నిలి చింది. మేకప్ మినిమల్‌గా, హెయిర్ లూజ్‌గా వదిలేసుకోవడం ఈ లుక్‌ను మరింత సహజంగా చూపించింది. సమంత కెరీర్ గురించి చెప్పాలంటే, 2010లో ఏ మాయ చేసావే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత దూకుడు, ఈగ, అత్తారింటికి దారేది, రంగస్థలం వంటి బ్లాక్‌బస్టర్‌లతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిం ది. తెలుగుతో పాటు తమిళంలోనూ అగ్రశ్రేణి నటిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా ది ఫ్యామిలీ మాన్ 2 వెబ్ సిరీస్‌లో చేసిన పాత్ర ఆమెకు కొత్త గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇటీవలి కాలంలో ఆరోగ్య సమస్యల కారణంగా సినిమాలకు కొంత విరామం తీసుకున్నా, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పటికప్పుడు యాక్టివ్‌గా ఉంటుంది. తన ప్రయాణం, వర్కౌట్ క్లిప్స్, వ్యక్తిగత ఆలో చనలను షేర్ చేస్తూ అభిమానులతో అనుబంధం కొనసాగిస్తోం ది. ఈ ఫోటోషూట్ కూడా ఆమె ఫ్యాషన్ సెన్స్, లైఫ్ స్టైల్‌పై ఉన్న క్లాస్‌ని మరోసారి చూపించింది. ఇక సమంత ప్రస్తుతం కొన్ని కీలక ప్రాజెక్ట్‌లలో నటిస్తోంది. శాకుంతలం తర్వాత ఆమె చేసిన ప్రయోగాలు మిశ్రమ స్పందన తెచ్చుకున్నా, రాబోయే చిత్రాలపై ఇంకా మంచి అంచనాలున్నాయి. బాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లపై కూడా ఆమె దృష్టి పెట్టింది. నటనతో పాటు బ్యూటీ, ఫిట్‌నెస్‌లలోనూ ఇన్స్పిరేషన్‌గా మారిన సమంత, అనేక మంది అభిమానులకి రోల్ మోడల్‌గా నిలుస్తోంది. మొత్తానికి, సమంత షేర్ చేసిన ఈ తాజా ఫోటోలు మరోసారి ఆమె లుక్‌ని హైలైట్ చేశాయి. ప్రస్తుతం ఆమె రక్త బ్రహ్మాండ అనే ప్రాజెక్టులో నటిస్తోంది.

## వెంకటేశ్‌కు గోల్డెన్ ఫేజ్ స్టార్ట్..



టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేశ్ మరోసారి తన సూపర్ ఫామ్‌ను చూపిస్తూ తన కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ప్రారంభించారు. మూవీ మొఘల్ డి.రామానాయుడు వారసుడిగా 'కలియుగ పాండవులు'తో వెండితెరకి ఎంట్రీ ఇచ్చిన వెంకీ, కొన్ని సంవత్సరాలుగా ఫ్యామిలీ ప్రేక్షకుల మన్ననలు పొందుతూ తనదైన స్థానం సంపాదించుకున్నారు. గత కొంత కాలంగా సరైన హిట్ లేక కాస్త నిరాశలో ఉన్న వెంకటేశ్, 2025 సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బంపర్‌హిట్ కొట్టి తిరిగి ట్రాక్‌లోకి వచ్చారు. అనిల్ రావిపూడి దర్శకత్వ ంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, తెలుగు సినిమా రికార్డుల్లో ఓ మైలురాయిగా నిలిచింది. ఈ సినిమాతో వెంకటేశ్ సీనియర్ హీరోల్లో ఈ స్థాయిలో కలెక్షన్లు రాబట్టిన తొలి నటుడిగా రికార్డ్ క్రియేట్ చేశారు. 'గుంటూరు కారం' సినిమాపై ఉన్న రూ.212 కోట్లు వసూళ్ల రికార్డును అధిగమించిన ఈ చిత్రం, 2025 సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. బ్లాక్‌బస్టర్ విజయంతో మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చిన వెంకటేశ్, ఇప్పుడు వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో ఓ కీలక పాత్ర కోసం వెంకటేశ్ అంగీకరించారు. ఈ సినిమా షూటింగ్‌ను అక్టోబర్ 20నుంచి ప్రారంభించబోతున్నారు. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో కూడా వెంకటేశ్ ఓ ప్రాజెక్ట్ చేయనున్నారు. గతంలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేయగా, ఇప్పుడిదే కాంబినేషన్ మళ్లీ తెరపైకి రానుంది. అక్టోబర్ 6 నుంచి షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమా పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. అంతేకాదు, సూపర్ హిట్ థ్రిల్లర్ సిరీస్‌కు కొనసాగింపుగా 'దృశ్యం 3' కూడా వెంకటేశ్ చేయనున్నారు. అదీ కాకుండా, నందమూరి బాలకృష్ణతో కలిసి ఓ మల్టీస్టారర్‌లో నటించడానికి కూడా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పలువురు యువ దర్శకులు కూడా వెంకటేశ్‌కు కథలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం.

## నాకు ఏ కష్టం వచ్చినా ఫస్ట్ కాల్ అతనికే చేస్తా

మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీవల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఆమె మాటల్లో.. "మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం" అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. "సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారు" అని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

## కొత్త ప్రయాణం మొదలు పెట్టిన సన్నీ లియోన్



వెండితెరపై తన గ్లామర్‌తో, ప్రత్యేక గీతాలతో ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి సన్నీ లియోన్ తన కెరీర్‌లో ఓ కొత్త అడుగు వేశారు. కేవలం నటిగానే కాకుండా ఇప్పుడు నిర్మాతగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో రానున్న ఓవెబ్ సిరీస్‌కు ఆమె నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈవిషయాన్ని సన్నీ స్వయంగతన సోషల్‌మీ డియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ గురించి సన్నీ లియోన్ మాట్లాడుతూ, "ఇది నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందుతున్న సిరీస్.స్క్రిప్ట్ వినగానే ఎంతో స్ఫూర్తి పొంది, వెంటనే ఈప్రాజెక్ట్‌లో భాగంకావాలని నిర్ణయించుకున్నాను. ఇలాంటి ఒక మంచి కథతో నిర్మాతగా నా ప్రయాణం ప్రారంభించడం చాలా సం తోషంగా ఉంది" అనితన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన కెరీర్‌లో ఇది ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డా రు. ఈ వెబ్ సిరీస్‌ను కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నత ప్రమాణాలతో నిర్మించనున్నట్లు తెలుస్తోంది.

కథలోని భావోద్వేగాలను సహజంగా పండించేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. గ్లామర్ పాత్రలకు కేరాఫ్‌గా నిలిచిన సన్నీ లియోన్, ఇలాంటి ఒక స్ఫూర్తిదాయక కథతో నిర్మాతగా మారడంపై బాలీవుడ్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## మెమోరబుల్‌గా రాంచరణ్, జాన్వీకపూర్ సాంగ్





తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పెద్ది. రాంచరణ్‌లీడ్ రోల్‌లో నటిస్తున్నాడుయాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈచిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. బుచ్చిబాబు సినిమాఅంటే హీరోయిన్ పాత్రలు బలమైన భావోద్వేగాలు, ఎఫెక్టివ్‌గా ఉంటాయని తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీకపూర్ రాంచరణ్ ప్రియురాలిగా కనిపించనుంది. ఇప్పటివరకు ఒకే ఒక పాటషూట్ చేయగా.. త్వరలోనే రాంచరణ్,జాన్వీకపూర్‌పై వచ్చే మాంటేజ్ సాంగ్‌ను చిత్రీకరించనున్నారట మేకర్స్. ఈపాట సినిమా కథను ముందుకు తీసుకెళ్లేలా సాగుతూ సరికొత్తగాఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి రాంచరణ్, జాన్వీకపూర్ అంద మైన రిలేషన్‌షిప్‌ను బుచ్చిబాబు సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌అంది స్తున్నాడు. పెద్ది మార్చి 27న 2026న థియేట ర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈచిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## నాకు మందు తాగే అలవాటు ఉంది



తెలుగులో వరుస విజయాలతో 'గోల్డెన్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల తాను చేసిన కొన్ని వ్యాఖ్యల తో వార్తల్లో నిలిచారు. తనకు మద్యం సేవించే అలవాటు ఉందని ఆమె బహిరంగంగా చెప్ప డం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అ యితే, తాను రోజూ మద్యం తీసుకోనని, కేవ లం తీవ్రమైన ఒత్తిడి లేదా ఆందోళనగా అనిపించిన సందర్భాల్లో మాత్రమే కొద్దిగా తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతత కోసం అప్పుడప్పుడు ఇలా చేస్తానని సంయుక్త వివరించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.పవన్ కల్యాణ్ 'భీమ్లా నాయక్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త, ఆ తర్వాత 'సార్', 'విరూపాక్ష'తో పాటు పలు చిత్రాలతో విజయాలు అందుకున్నారు. బాలకృష్ణతో కలిసి నటించిన 'అఖండ 2' సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. 'స్వయంభు', 'నారి నారి నడుమ మురారి', పూరి జగ న్నాథ్, విజ య్ సేతుపతి చిత్రాల్లో ఆమె నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు.

కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది. పలు భాషలకు చెందిన స్టార్లు అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215